జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 01 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 54 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:57 AM , సూర్యాస్తమయం : 06:35 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

### అలోక్ జోషి ఛైర్మన్‌గా నియామకం

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు

మిగతా12లో..

## కార్మికుల శ్రేయస్సు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం


### మేడే శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే' డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు

మిగతా 2లో..

# జనాభా లెక్కలతోనే కులగణన

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
### వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
### పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య
### సరిహద్దు ఉద్రిక్తతతో పాటు పలు అంశాలపై చర్చ



న్యూఢిల్లీ,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన

మిగతా 2లో..

### కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

కాంగ్రెస్ ఏనాడూ నిర్వహించలేక పోయింది
కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు- కులగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ

## కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

- తమ డిమాండ్‌కు కేంద్రం తొలగ్గింది
- విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు
- కులగణనపై తెలంగాణ మాట చెల్లింది
- కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
- కేంద్రానికి సీఎం రేవంత్ కృతజ్ఞతలు

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): కులగణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో పాటు- కుల గణన చేస్తామని బుధవారం సంచలన ప్రకటన చేసింది. అయితే, ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కాంగ్రెస్ ఒత్తిడి మేరకే కేంద్రం తలొగ్గిందని, కుల గణనకు అంగీకరించిందని ఆయన అన్నారు. మేము కుల గణన నిర్వహిస్తామని పార్లమెంట్‌లో చెప్పాము. 50 శాతం

మిగతా 2లో..



## తెలంగాణ ఇస్తే పదేళ్లు
# దోపిడీ చేశావ్

- మళ్లీ మమ్మల్నే విలన్ అంటావా?
- ఏం చేస్తున్నామో.. చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
- కేసీఆర్ విమర్శలను తిప్పికొట్టిన సీఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి: భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో

మిగతా 2లో..

## ఎక్స్‌ప్లోజివ్ ఘటనలో కోటి పరిహారం

### కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్న కంపెనీ

హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలో నిన్న జరిగిన భారీ పేలుడు ఘటనలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం విషాదం రేపింది. దీంతో మృతుల కుటుంబాలకు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అలాగే, బాధిత కుటుంబంలో ఒకరికి కంపెనీలో శాశ్వత ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేలా కంపెనీ అంగీకరించింది. యాదాద్రి జిల్లాలోని మోటకొండూరు మండలం కాటేపల్లిలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లోని 18ఏ బ్లాక్ భవనంలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. క్వారీల్లో వినియోగించే బాంబుల

మిగతా 12లో..

# నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణ

- పలు కీలక నిర్ణయాలు తీసుకున్న పోలీస్ శాఖ
- రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌ల ఏర్పాటు
- పలు పోలీస్‌స్టేషన్ల పేర్లు మార్పు
- వివరాలు వెల్లడించిన సీపీ సీవి ఆనంద్



హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణలో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్త నిర్ణయాలు, వాటి వివరాలను నగర పోలీస్ కమిషన్ సివి ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ ను 35 సంవత్సరాల తర్వాత పోలీసు పునః వ్యవస్థీకరణ చేయడానికి ఉత్తర్వులు చేసారు. ఈ క్రమంలో పలువురు సిఐలను భారీగా బదిలీ చేశారు. కొత్త ఉత్తర్వుల ప్రకారం రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌లు (సౌత్ ఈస్ట్,సౌత్ వెస్ట్), 11 కొత్త లా అండ్ ఆర్డర్ డివిజన్‌లు, ఒకటి అదనపు ట్రాఫిక్ జోన్ (ట్రాఫిక్ 3), మరో 11 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 71), 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 31) ఏర్పాటు చేసినట్లు- తెలిపారు. అలాగే నగరంలో ఉన్న 7 జోన్‌లకు 7 మహిళా పోలీస్ స్టేషన్‌లతో మహిళా భద్రతా విభాగం, ప్రత్యేక సైబర్ క్రైమ్ యూనిట్, ఐటీ- వింగ్, నార్కోటిక్స్ వింగ్ ఏర్పాటు చేసారు. ఈ మార్పుల కోసం అదనంగా 1200 మంది సిబ్బందిని

మిగతా 2లో..

# బాలికలదే పైచేయి..

### తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- 92.78శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- ఫలితాల్లో 94.26 శాతంతో బాలికల పైచేయి
- మహబూబాబాద్ ఫస్ట్.. వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి: తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్ర భారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా

మిగతా 2లో..

# తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

### విభజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్
### విచారణ చేసి తీర్పు రిజర్వ్‌చేసిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

### టీజీపీఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ

హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో

మిగతా 12లో..



## ఆర్టీసీలో సమ్మె సరికాదు.. ఇప్పుడా పరిస్థితి లేదు

### సమస్యలపై కలిసి చర్చించుకుందాం
### రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): ఆర్టీసీ సమ్మె నోటీసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. మే 7నుంచి తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని.. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు.

మిగతా 2లో..

## కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్న బలగాలు

### జాతీయ జెండా ఎగురేసిన జవాన్లు

ములుగు,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలోని కర్రెగుట్టల్లో మావోయిస్టు నేతలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఆపరేషన్ 9వ రోజుకు చేరుకుంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కర్రెగుట్టలను భద్రతాబలగాలు తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. కర్రెగుట్టపై పూర్తి పట్టును సాధించడంతో ఆపరేషన్ కగార్ సక్సెస్ అయింది. 10 వేలకు పైగా సాయుధ బలగాలు ఈ

మిగతా 12లో..

# సీఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

### అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.



## పాక్ ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనమే
# సమస్యకు పరిష్కారం

### బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ అభిప్రాయం

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ప్రజాజ్యోతి): పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసకోవడమే కాశ్మీర్ సమస్యకు పరిష్కారమని భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పీఓకే ఎప్పటికీ భారత్‌దే అని మేఘనాథ్ దేశాయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిని దేశ ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై

మిగతా 2లో..



# సంపాదకీయం

## కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పొరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్దతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది. కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్ధతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీల మోచేతి నీళు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ధి అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పొరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మికోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

# తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

మొదటిపేజీ తరువాయి..

అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది.డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను



అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరఫున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు-, తెలంగాణలో 119 సీట్లు- ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్థవంతంగా ఉంటుందని వాదించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ఎన్నికల సంఘం తమ స్థానాన్ని సమర్థించుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం, 2026 తర్వాత జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని వారు వాదించారు. అంతకుముందు సీట్ల పెంపు కోసం రాజ్యాంగ సవరణ అవసరమని, ఇది సంక్లిష్టమైన ప్రక్రియ అని పేర్కొన్నారు.

# బాలికలదే పైచేయి..

మొదటిపేజీ తరువాయి..

ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్‌ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

## తెలంగాణ ఇస్తే పదేళ్లు
# దోపిడీ చేశావ్



మొదటిపేజీ తరువాయి..

సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నావో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

# నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణ



మొదటిపేజీ తరువాయి..

మంజూరు చేసారు. గత 2 సంవత్సరాలుగా, పోలీసు స్టేషన్ హద్దులపై అలాగే కొత్త పోలీస్ స్టేషన్‌లకు వెళ్లడంలో ఎదురవుతున్న సమస్యలపై ప్రజల నుండి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. ట్రాఫిక్ పోలీసులకు, లా అండ్ ఆర్డర్ పోలీసులకు కొన్ని ప్రాంతాలలో అధికార పరిధిపై గందరగోళం ఉండటం, సైబర్ క్రైమ్ వింగ్‌ను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని చర్చించి నివేదించడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా మొత్తం హైదారాబాదు సిటీ పోలీసుకు మంజూరైన 17,020 మంది సిబ్బందిని అంతర్గత సర్దుబాటు, పునః కేటాయింపులు మార్పులతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మార్పుల వలన రాబోయే పదేళ్ల వరకు హైదరాబాద్ నగర పోలీసులు బాగా పనిచేయటానికి అనుకూలంగా ఉంటుందని సిపి తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు పరిధిలో 72వ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌గా టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసారు. ఇంతకు ముందు ఉన్న ఫిల్మ్‌నగర్ పిఎస్, మెహదీపట్నం పిఎస్ , గోల్కొండ పిఎస్ పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాలను ఇప్పుడు కొత్తగా ఏర్పాటు- చేసిన టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. స్థానిక ప్రజలు తొందరగా గుర్తు పట్టడానికి వారికి అనువుగా ఒకటి లా అండ్ ఆర్డర్ డివిజన్ పేరు, మూడు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లకు స్థానికంగా ప్రసిద్ధి చెందిన అలాగే స్థానిక సూచనలను ప్రతిబింబించేలా పేర్లు మార్చారు. గోల్కొండ డివిజన్‌ను ఇప్పుడు టోలిచౌకి డివిజన్ గాను, సెక్రటేరియట్ పిఎస్‌ను లేక్ పిఎస్‌గా ను, హుమాయున్ నగర్ పిఎస్‌ను మెహదీపట్నం పిఎస్ గాను, షాహినాయత్ గంజ్ పిఎస్‌ను గోషామహల్ పిఎస్‌గా పేరు మార్చారు.లా అండ్ ఆర్డర్ డివిజన్ల ప్రకారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల హద్దులు ఉండాలని ప్రస్తుతము ఉన్న మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను తీసేశారు. ఆగాగే ప్రస్తుతం ఉన్న లా ఆండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్ల పరిధి ప్రకారం వాటికి సంబంధించిన ఏరియాల్లో పనిచేయడానికి ట్రాఫిక్ నాంపల్లి పీఎస్, ట్రాఫిక్ అంబర్‌పేట్ పీఎస్, ట్రాఫిక్ లంగర్ హౌస్ పీఎస్, ట్రాఫిక్ బహదూర్‌పుర పీఎస్, ట్రాఫిక్ నల్లకుంట పీఎస్‌ల పేర్లు మార్చి ట్రాఫిక్ గాంధీ నగర్ పీఎస్, ట్రాఫిక్ ఉస్మానియా యూనివర్సిటీ- పీఎస్, ట్రాఫిక్ కుల్సుంపుర పీఎస్, ట్రాఫిక్ ఛత్రినాకా పీఎస్, ట్రాఫిక్ సైదాబాద్ పీఎస్ లుగా పేర్లు మార్చారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏర్పాటు చేసారు. ఇందుకోసం ఒక ఇన్స్పెక్టర్, 8 సిబ్బంది ఏర్పాటు- చేయగా.. జువెనైల్ బ్యూరో యూనిట్ కు - ఒక ఇన్స్పెక్టర్ తో 7 మంది సిబ్బంది ఉంటారు అని తెలిపారు. అలాగే ప్రతి లా అండ్ ఆర్డర్ జోన్‌లో ఒక సైబర్ క్రైమ్ సెల్‌లను ఏర్పాటు- చేసారు. ప్రస్తుత, భవిష్యత్ పోలీసింగ్ అవసరాలకు తగిన విధంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు మంజూరైన సిబ్బంది సంఖ్యతో బలోపేతం చేశారు. పునర్వ్యవస్థీకరణలో జరిగిన మార్పులు అధికార పరిధి పటాలు, సంప్రదింపు, పోలీసు స్టేషన్ వివరాలు, పోలీస్ స్టేషన్ స్థానాలు త్వరలో హైదరాబాద్ సిటీ-పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడతాయని ఆనంద్ తెలిపారు.

# జనాభా లెక్కలతోనే కులగణన

మొదటిపేజీ తరువాయి..

అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.

## కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

మొదటిపేజీ తరువాయి..

రిజర్వేషన్ పరిమితిని కూడా రద్దు చేస్తామని అన్నాము. నరేంద్రమోడీ కేవలం 4 కులాలు ఉన్నాయని మాత్రమే చెప్పేవారు. ఏం జరిగిందో తెలియదు కానీ, 11 ఏళ్ల తర్వాత కులగణనను ప్రకటించారని అన్నారు. కులగణనపై ఎంత -టైమ్ పడుతుందో కావాలని, దీనిపై మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని, తెలంగాణ కుల గణన కేంద్ర ప్రభుత్వానికి ఒక నమూనాలా, బ్లూ ప్రింట్‌గా మారవచ్చని ఆయన అన్నారు. కుల గణనకు ఈ ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నామని, కుల గణనకు రెండు ఉదాహరణలు ఒకటి తెలంగాణ, రెండోది బీహార్ అని, ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉందని రాహుల్ చెప్పారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు మాత్రమే కాదని, కొత్త అభివృద్ధి నమూనాను తీసుకురావడమే తమ దృక్పథమని అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు వారి భాగస్వామ్యం ఎంత అనేది కుల గణన ద్వారా కనుగొనబడుతుందని చెప్పారు. ఆర్టికల్ 15(5) ప్రకారం, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు ఇప్పటికే చట్టంగా ఉందని, ఎన్డీయే బీజేపీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలని రాహుల్ గాంధీ కోరారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. పెహల్గామ్ దాడికి పాల్పడినవారు సరైన మూల్యం చెల్లించుకోవాలని, ఉగ్రవాదంపై పోరుకు తమ మద్దతు ఉంటు-ందని చెప్పారు. ప్రధాన మంత్రి ఊగిసలాడకూడదని, అరకొర చర్యలు తీసుకోరాదని, పెహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారిని అమరవీరులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయాన్ని బాధిత కుటు-ంబీకులు తన ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేసినట్లు- వెల్లడించారు. కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## కులగణన సర్వే చారిత్రక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు- బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లెవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. మోడీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతే అయితే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.తెలంగాణసహా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన ఈ కులగణన సర్వేలో పారదర్శకత లేనేలేదని అన్నారు. రాజకీయ లబ్ది కోసమే సర్వేలు నిర్వహిస్తూ తమకు అనుకూలమైన కులాల జనాభా పెంచుతూ, ఇతర కులాల జనాభాను తగ్గించే చూపే ప్రయత్నం చేశాయని..

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..

అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని ఛైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్టర్న్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మాంటీ- ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి-టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత ఛైర్మన్‌గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను పరిశీలించే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు- ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు.ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. ఎందుకంటే దేశం ఎదుర్కొంటు-న్న సవాళ్లు, అంతర్జాతీయ రాజకీయాలు, సైబర్ భద్రత, ఉగ్రవాద బెదిరింపులు వంటి అంశాలపై ఈ బోర్డు సమగ్ర విశ్లేషణలు, సలహాలు అందించనుంది.

## కార్మికుల శ్రేయస్సు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..


విస్తరిస్తుందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని అన్నారు. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని ఆయన అన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. 'మే' డే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం 5 లక్షల ప్రమాద బీమా అమలు చేసిందన్నారు. తెలంగాణ గిగ్, ఎ÷-లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు -2025 త్వరలో తీసుకవస్తామన్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలను అందుకుంటూ విజయవంతంగా అమలవుతుందని చెప్పారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇవ్వడంతో పాటు-, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా.. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. చేనేత కార్మిక కుటుంబాలను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు రుణమాఫీ అమలు చేశామన్నారు.

## పాక్ ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనమే
# సమస్యకు పరిష్కారం

మొదటిపేజీ తరువాయి..

సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదులను శిక్షించడానికి, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే.. భారత్ కఠినంగా జవాబివ్వాలని కోరారు. పీఓకే ఎప్పటికీ భారత్‌దే అని మేఘనాథ్ దేశాయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిని దేశ ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా భారత సంతతికి చెందిన బ్రిటిష్ ఎంపీ లార్డ్ మేఘనాథ్ దేశాయ్ స్పందించారు. కశ్మీర్ వివాదాన్ని పూర్తిగా రూపుమాపాలంటే పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని భారత ప్రభుత్వానికి సూచించారు. అదొక్కటే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన దాడి చాలా క్రూరమైనదని ఆవేదన వ్యక్తంచేశారు. కశ్మీర్ వివాదంలో ఈ ఘటనే చివరిది కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తాను నమ్ముతున్నానని అన్నారు. కశ్మీర్‌లో ఉన్న సమస్యల్ని శాశ్వతంగా పరిష్కరిస్తానని ప్రధాని ఇప్పటికే పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు. పహల్గాం ఉగ్రదాడి నేరస్థులకు కఠిన శిక్ష విధించాలని తాము భారత్‌ను కోరుతున్నట్లు- బ్రిటన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. ఉగ్రవాద నిర్మూలనలో న్యూఢిల్లీకి తాము ఎప్పటికీ అండగా ఉంటామని తెలిపింది. పహల్గాం ఘటనకు వ్యతిరేకంగా ఇటీవల లండన్‌లో భారతీయులు నిరసన చేపడుతున్న సమయంలో అక్కడి పాకిస్థాన్ హైకమిషన్ అధికారి వారిని బెదిరిస్తున్నట్లు- ఉన్న వీడియో తమను ఆందోళనకు గురి చేసిందని తెలిపింది. దీనిపై విచారణ జరుపుతున్నామని వెల్లడించింది.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలి



- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి ఉత్తమ్.





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 30, (ప్రజాజ్యోతి) :** యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాదులో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో మంత్రి వరి ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఈ సంవత్సరం యాసంగి పంట 54 లక్షల 89 వేల ఎకరాల్లో సాగు కాగా, దాదాపు కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అంచనా వేశామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ, తూకం, శుద్ధీకరణ యంత్రాలు, టార్పాలిన్ షీట్లు, గన్ని బస్తాలు లాంటి వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. తరుగు పేరిట అదనంగా ధాన్యం తీసుకోవద్దని స్పష్టం చేశారు. ధాన్యం రవాణా కోసం తగినన్ని లారీలు సిద్ధంగా ఉంచాలని, కూలీల కొరత లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలన్నారు. గోదాముల పర్యవేక్షణ కూడా నిరంతరంగా కొనసాగించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కేంద్రంలో అవసరమైన యంత్రాలు, సామగ్రి అందుబాటులో ఉంచామని వివరించారు. అదనపు కలెక్టర్‌తో కలిసి పర్యవేక్షణ చేపడతామని, నిర్ణీత సమయంలో ధాన్యం కొనుగోలు పూర్తిచేస్తామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఏ డి మార్కెటింగ్ గజానంద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర మహారాజ్ జయంతి



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 30 :** బజార్ హత్నూర్ మండలంలోని భోస్ర గ్రామములో మహాత్మా బసవేశ్వర జయంతి సంద ర్భంగా జెండా ఆవిష్కరణ చేసి బసవేశ్వర చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. బసవేశ్వరుడి సేవలు, బోధనలను స్మరించుకొన్నారు. సమాజంలోని మత ఛాందసాన్ని ఖండించి, సాంఘిక దురాచారాల మీద పోరాటం చేయడమే కాకుండా, వర్ణ, కుల, లింగ వివక్ష లేని సమాజం కోసం 902 ఏండ్ల క్రితమే పోరాడిన సామాజిక దార్శనికుడు బసవేశ్వరుడు అని గజానంద్ కొనియాడారు. అనుభవ మంటపం' వ్యవస్థను ఏర్పాటు చేసి, అన్ని కులాలకు అందులో ప్రాతినిధ్యం కల్పించి, పార్లమెంటరీ ప్రజాస్వామిక పాలనకు బీజాలు వేశారని సొంటకే గజానంద్ తెలిపారు. కుల మతాలకు అతీతంగా మనుషులంతా ఒకటేననే బసవేశ్వరుని సమతా తాత్వికతను వెల్లడించారు. దళిత, బహుజన, గిరిజన వర్గాలు, మహిళా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ బసవేశ్వరుని ఆశయాలను కొనసాగించలని మాజి సొంటకే గజానంద్ స్పష్టం చేశారు. బసవ జయంతి లో పాల్గొన్న వారు దయానంద,%ఖ%. గజనంద్, కేశవ్, శివలింగ్, శివరాజ్, సంగం, రాజు, %స్త్ర%, పర్శురామ్, మనిక్ రావు, నాగ్‌నాథ్, ప్రభాస్ మరియూ భోస్ర గ్రామ యువకులు భోస్ర గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## ముస్కాపూర్ ప్రభుత్వ హైస్కూల్లో పదవ తరగతిలో 99.22% ఉత్తీర్ణత

**ఖానాపూర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ హైస్కూల్లో 129 మంది పదవ తరగతి విద్యార్థులకు 128 మంది ఉత్తీర్ణత సాధించి ఖానాపూర్ ప్రాంతంలో 99.22% ప్రతిభ చాటారు మస్కాపూర్ స్కూల్ కాపర్ కు 565 మార్కులు కట్టెకోల శ్రీవల్లి 564 రెండవ టాపర్ జుదే రా రాజు నిలిచారాని హెడ్మాస్టర్ బోనగిరి నరేందర్ రావు సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థుల పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల కృషి ఈ ఉత్తీర్ణతలో ఉందని తెలిపారు.

## పెయింటింగ్ కళాకారులకు ఉపాధి కల్పించాలి

### అధ్యక్షులు గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్



**ఖానాపూర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** పెయింటింగ్ కళాకారులకు ఉపాధి కల్పించాలని జిల్లా పెయింటింగ్ కళాకారుల అధ్యక్షులు గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్ ఖానాపూర్ లో విడుదల చేసిన ప్రకటనలో కోరారు. ఖానాపూర్ ప్రాంతంలోని స్థానిక కళాకారులు ప్రభుత్వం వచ్చే పెయింటింగ్ పనులు, స్కూల్ పెయింటింగ్‌లు, ఉపాధి పనులు స్థానిక కళాకారులకు కాకుండా మధ్యవర్తులకు అప్పగించి స్థానిక కళాకారులకు నష్టం కలిగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఖానాపూర్ పెంబి కడెం కళాకారుల సంఘం అధ్యక్షులు గుగ్గిళ్ల రాజేందర్ గౌడ్ స్థానిక పెయింటింగ్ కళాకారులతో కలిసి మాట్లాడుతూ, మండల స్థాయిలో ఉండే అసలైన కళాకారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. చిన్నా, పెద్దా సంబంధం లేకుండా పెయింటింగ్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలు కేవలం స్థానిక కళాకారులకే ఇవ్వాలని కోరుతున్నారు.నిర్మల్ జిల్లాలో సుమారు 120 మంది కళాకారుల కుటుంబాలు స్థిరమైన జీవనం లేక, తక్కువ ఆదాయంతో జీవనం సాగిస్తున్నారనిఅన్నారు నిరుపేద పెయింటింగ్ కళాకారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సొంత స్థలం లేని వాళ్లను గుర్తించి, ఇళ్ల స్థలాలు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో, మండలాల్లో ఉన్న కళాకారుల గుణాంకాలను ప్రభుత్వం సేకరించి అరత కలిగిన వాళ్లకు ఉపాధి కల్పించాలని కళాకారుల బృందం కోరింది ఈ సమావేశం లో ఉపాధ్యక్షులు బొంగోని అమరేందర్ గౌడ్, సాయిరాజ్, సట్ల రాజేందర్, కైరం సురేష్ గౌడ్, గడ్డం సుధాకర్ గౌడ్,దేవేందర్ గౌడ్,రాజ్ కుమార్లు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులు









**వాంకిడి, ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి) :** అసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల (బాలుర) విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో 69/70 ఉత్తీర్ణులై 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏ వరుణ్ 561 , జి.కార్తీక్ 543, వి .మణికంఠ 542, మరియు ఎస్ పవన్ కళ్యాణ్ 540 మార్కులు సాధించి పాఠశాలలో వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో ఇది చారు. అలాగే 12 మంది 500 పైగా మార్కులు సాధించి నందుకు పాఠశాల ప్రిన్సిపాల్ బి.శ్వేత మరియు ఉపాధ్యాయ బృందం పిల్లలని అభినందించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలలో 100% ఉత్తీర్ణత

**ఖానాపూర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత పొందిన ఖానాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాల 73 మంది విద్యార్థులు కలిగి పరీక్షలు రాయగా 73 మంది 100% ఉత్తీర్ణత పొందారని ప్రిన్సిపాల్ సృజనా దేవి తెలిపారు 73 లో 70 మందికి 500 పైగా మార్కులు సాధించగా 588 మార్కులతో కే శ్రీవాణి ప్రథమ స్థానంలో 584 రుచిత రెండవ స్థానంలో నిలిచిందని తెలిపారు విద్యార్థుల పట్టుదలతో పాటు ఆశ్రమ కళాశాల ఉపాధ్యాయుల శ్రమ ఎంతో ఉందని ప్రిన్సిపాల్ సృజనా దేవి అన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఎప్రిల్ 30, (ప్రజాజ్యోతి) :** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు బసవేశ్వర మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బసవేశ్వర మహారాజ్ నాటి కాలంలోనే సమాజంలో అసమానతలను తొలగించి సమానత్వాన్ని నెలకొల్పేందుకు నిరంతరం కృషి చేశారని అన్నారు. మహిళల హక్కుల కోసం పోరాడిన విప్లవాత్మక నాయకుడుగా ఆయనను కొనియాడారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వర ఆలోచనలు, విలువలను అనుసరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సీపీఓ జీవరత్నం, ఎస్సి కార్పొరేషన్ ఈ డి శంకర్, పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, అధికారులు, వీరశైవ లింగాయత్ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాకివ్వరూ ఇందిరమ్మ ఇళ్ళు

- కాచెన్ పల్లి గ్రామ దళితుల ఆవేదన
- ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయకపోవడంపై అసహనం





**ప్రజాజ్యోతి ఏప్రిల్ 30 (చెన్నూరు) :** చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నమ్మకాన్ని వమ్ము చేస్తూ పలు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాసులకు కక్కుర్తి పడి ఇందిరమ్మ ఇళ్ళ మంజూరులో భారీ అవక తవకలకు పాల్పడుతున్నట్లుగా చెన్నూరు మండలంలో చర్చనీ యాంశం అవుతుంది. ఇటీవలే ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు జరగగా, మండ లంలోని కిష్టంపేట, సుద్దాల, ఎర్రగుంటపల్లి వంటి గ్రామాల్లో ప్రజలు ఆందోళనలు సైతం చేపట్టగా, కాచెన్ పల్లి గ్రామంలో మరోమారు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జరిగిన అవకతవకలు తెరపైకి వచ్చాయి. పూరి గుడిసెల్లో జీవనం సాగించే పలువురు దళితులను అనర్హులుగా పేర్కొంటూ, గ్రామంలోని అగ్రవర్ణ కులాలకు చెందిన పలువురు బడా బాబులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నేతకాని వాడలో ఒక్కరికి కూడా సరైన ఇళ్ళు లేనప్పటికీ గ్రామ కమిటీ సభ్యులు తమ వాడకు ఒక్క ఇళ్ళు కూడా మంజూరు చేయకపోవడం దారుణమని, ఒక్కో ఇందిరమ్మ ఇంటికి గానూ 50వేల నుండి 1లక్షా వరకు ఒప్పందాలు కుదుర్చుకొని ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులమైన తమ లాంటి అబాగ్యులకు అధికారుల సహకారంతో ప్రభుత్వ పథకం అమలవకుండా చేస్తున్నారని, ఇప్పటికైనా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్పందించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో విచారణ జరిపి ఇళ్ళు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యేలా చూడాలని, లేని పక్షంలో నిరుపేదలైన తమ గ్రామస్తులకు న్యాయం జరిగే వరకు ఎంత దూరం అయినా వెళ్తామని, అవసరం అయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి తమ గోడు వెళ్ళబోసుకుంటామని గ్రామస్తులు హెచ్చరించారు.

## ప్రతిభకు దక్కిన గుర్తింపు



**కాగజ్ నగర్ రూరల్ : ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలోని 33 జిల్లాల తెలంగాణ ఉద్యమ సాధనకై కృషిచేసిన కళాకారులకు నింగి నేల – మేము సైతం సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించి శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డులు అందించారు . ఈ యొక్క అవార్డు కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్నగర్ కి చెందిన డొంగ్రి సంతోష్ ని నృత్య కళాకారుడుగా గుర్తించి శ్రీకాంత్ చారి అవార్డు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉంది నేను నిర్వహించే కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం కొరకు నాకు ఈ అవార్డ్ చాలా ఉత్సాహాన్ని అందించింది. మమ్మల్ని గుర్తించిన ఈ యొక్క సంస్థకు మా యొక్క కళాకారుల పక్షాన కళాకారులను ప్రోత్సహిస్తూ నందుకు సంస్థ నిర్వాహక పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## లింగాపూర్ హైస్కూల్‌లో 100% ఉత్తీర్ణత

### మండలంలో టాపర్‌ను ఇచ్చిన పాఠశాల

**కడెం, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ ప్రభుత్వ హైస్కూల్ ప్రతిభాపరంగా చక్క టి విజయం సాధించింది. పద వ తరగతిలో విద్యాభ్యాసం పూర్తి చేసిన 80 మంది విద్యార్థులూ ఉత్తీర్ణులవగా, పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో టాప్‌గా నిలిచింది. మండల టాపర్‌గా ఏం.జీవన జ్యోతి 563 మార్కులతో, రెండవ స్థానంలో బి.అర్చన 554 మార్కులతో, మూడవ స్థానంలో యస్. వర్షిత 551 మార్కులతో నిలిచారు. ముఖ్యంగా 31 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించటం గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బచ్చు వెంకటరమణ తెలిపా రు.విద్యార్థుల పట్టుదల, ఉపా ధ్యాయుల అంకితభావంతో ఈ ఫలి తాలు సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## నారి శక్తి ప్రోగ్రాంలో బాగంగా మహిళా సిబ్బంది

# పెట్రోలింగ్ డ్యూటీతో పాటు అవగాహన కార్యక్రమాలు

### నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలో ప్రతి బుదవారం నారి శక్తి పోగ్రాం లో బాగంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో మహిళ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల తెలిపారు సైబర్ మోసాలు, ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల దుష్పలితాలు, మద్యం తాగి వాహనాలు నడపటం వాళ్ళ సంభవించే ప్రమాదాలు వాటికి కారకులపైన తీసుకునే చట్ట పరమైన చర్యలమీద చర్చించారు. ముఖ్యంగా గ్రామాల్లో తిరిగి గ్రామ ముఖ్యులను కలసి శాంతి భద్రత సమస్యలను కనుక్కోవటం వారితో మాట్లాడి గ్రామాల్లో కొత్తవారు కనిపిస్తే వెంటనే 100 కి కాల్ చేయాలనితెలిపారు.

చైన్ స్నాచ్ దొంగల బారిన పడకుండా తీసుకోవాలన జాగ్రత్తలు, వేసవి సెలవుల్లో బయటి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా వివరించటం జరిగిందని అన్నారు అదనంగా పెట్రోలింగ్ బాధ్యతలు, 100 డయల్ కాల్, ఆఫెండర్ ల కదలికలు తనికి చేయటం వంటి బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఏ.ఎస్పీ భైంసా, రాజేష్ మీన ఏ.ఎస్పీ నిర్మల్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐ లు మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం వల్ల మహిళా పోలీసుల్లో సైతం ఆత్మస్థైర్యం పెంపేంపోదండంతోపాటు డ్యూటీ నిర్వాహణలో ప్రత్యక్ష అనుభవాలు తెలుసుకోగలుగుతారని ఎస్పీ జానకి షర్మిల అన్నారు.

## నియోజకవర్గంలోని 10 తరగతి టాపర్లకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రశంసలు



**ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాల్లో ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండల గ్రామాల్లోని విద్యార్థులు పదవ తరగతిలో 500 కు పైబడి 600 వరకుర్యాంకులు సాధించడం ప్రశంసనీయమని ఎమ్మెల్యే బొజ్జపటేల్ అన్నారు గిరిజన నియోజకవర్గంలో గల ఆశ్రమ పాఠశాలలతో పాటు మహాత్మ జ్యోతి రావు పూలే కస్తూరిబా ఐటీడీఏలోని ఆశ్రమ గురుకులతో పాటు నియో జకవర్గంలోని అన్ని ప్రభుత్వ హైస్కూల్లో ప్రైవేట్ హైస్కూల్ లకు దీటుగా అధిక శాతం విద్యార్థిని విద్యార్థులు ర్యాంకులు సాధించడం సంతోషకరమ న్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తకు ఆశ్రమ గురుకులాల ప్రధానోపా ధ్యాయ ఉపాధ్యాయ సిబ్బందికి నియోజకవర్గంలోని మూడు జిల్లాలకు చెందిన డిఓ లను ఎంఈఓ లను ప్రశంసిస్తూ పాఠశాలలో విద్యను బోధించిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా భోజ్జు పటేల్ అభినందనలు తెలిపారు విద్యార్థులు ఈ ప్రతిభతో ఆగకుండా భవిష్యత్తులోనూ ఉన్నత విద్యను అభ్యసించి రాష్ట్ర దేశస్థాయిలో మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని బొజ్జపటేల్ ఆకాంక్షించారు నియోజకవర్గంలోని ఖానాపూర్ కడం పెంబి దస్తురాబాద్ జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలాలలోని హై స్కూల్‌లో సత్తా చాటిన విద్యార్థులకు శుభాశీస్సులు అందజేశారు.

## నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా జీ.నారాయణ




**కల్ ర్ 30. ఏప్రిల్ ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కేంద్రంలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా డా జీ నారాయణ బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల ఉన్నత విద్యాశాఖ కమీషనర్ శ్రీమతి దేవసేన ఆదేశాల మేరకు నారాయణఖేడ్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న నారాయణ కు కళాశాల ప్రిన్సిపాల్‌గా నేటి నుంచి బాధ్యతలు ఇవ్వడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ గా బరువు బాధ్యతలు తమ విద్యార్థులపై శ్రద్ధ మరియు ఏకాగ్రత విధేయతలతో వారికి ఉన్నత శిఖరాలకు అందించడం చదువుపై ఉన్న ఆసక్తిని బట్టి వారికి ప్రోత్సాహం ఇవ్వడం గురుతర బాధ్యత గా స్వీకరించాల్సి వస్తుందని. కావున నాతోటి అధ్యాపక వర్గం సహాయ సహకారాలు అందిపుచ్చుకుని ఆ యొక్క కళాశాల యొక్క కీర్తి ప్రతిష్టలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడానికి కృషి చేయగలనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన అధ్యాపక బృందం ఉన్నారు.

## అగ్ని ప్రమాదంలో జొన్న పంట దగ్ధం పరిశీలించిన ఆడే గజేందర్

### రైతుల సమక్షంలో కలెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడి రైతులకు న్యాయం చేసేవిధంగా చూడాలన్న అదే గజేందర్ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తన్నారు







**బజారత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 30 :** బజారత్నూర్ మండలంలోని దేగామ గ్రామ శివారులో దాదాపు సుమారు 10ఎకరాల పొలంలో ఉన్నటువంటి 10 మంది రైతుల పొలంలో ఉన్నటువంటి జొన్న పంట మరియు స్ప్రింక్లర్ పైపులు అగ్ని ప్రమాదానికి పూర్తిగా దహనమైంది దాదాపు పది లక్షల వరకు నష్టం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ కాలిపోయిన జొన్న పంటను పరిశీలించడానికి కాంగ్రెస్ పార్టీ బజారత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండు రంగ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హుటా హుటిన వచ్చి పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి సంఘటన స్థలానికి పిలిచి పంట వివరాలను నమోదు చేయించారు, రైతుల సమక్షంలో ఆడే గజేందర్ , జిల్లా కలెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడి రైతులకు ప్రభుత్వం తరఫున న్యాయం చేసే విధంగా చూస్తానని తెలిపారు అదే విధంగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క గారి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. రెవెన్యూ అధికారులు వచ్చి పరిశీలించి మరియు సీఐ. మరియు ఆడే గజేందర్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు

## మహాత్మ బసవేశ్వర జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం శ్రీ మహాత్మ బసవేశ్వర 892 వ, జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి పాల్గొని మహాత్మా బసవేశ్వర చిత్రపటాన్ని పూలమలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 12 వ, శతాబ్దంలో జన్మించిన బసవేశ్వరుడిని బసవన్న, బసవుడు,విశ్వగురువని పిలుస్తారని,సమాజంలో కుల వ్యవస్థను,వర్ణబేదాలను,లింగ వివక్షతను, సామూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది లింగాయత్ ధర్మం స్థాపించారని అన్నారు. కర్ణాటకలోని భాగేవాడే ఇతని జన్మస్థలమని, 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించాడని ఐదు రూపాయల నాణెం పై బసవేశ్వరుడిని చిత్రీకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అమరేందర్ గారు,మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి ):** వనపర్తి నియోజకవర్గంల్ పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభాలు, శంకుస్థాపనలతో పాటు భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసురెడ్డి కార్యక్రమాల ఏర్పాట్లను బుధవారం వనపర్తి శాసనసభ్యులు. తూడి మేఘారెడ్డి గారు పరిశీలించారు మొదటగా కలెక్టర్ కార్యాలయ సమీపంలోని హెలిపాడ్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మెడికల్ కళాశాల విద్యార్థుల వసతి గృహం ప్రారంభ కార్యక్రమం, వనపర్తి ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభ కార్యక్రమాలను సందర్శించారు. వర్చువల్ విధానంలో రేవల్లి, ఏదుల శ్రీరంగాపురం తాసిల్దార్ కార్యాలయాల నూతన భవన నిర్మాణాల శంకుస్థాపన, ఎస్సి బాలికల వసతిగృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్ల కార్యక్రమాలను పరిశీలించారు. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల వసతి గృహ ప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లు,అంబేద్కర్ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్ట అభివృద్ధి పనుల శంకుస్థాపన ఏర్పాట్లును పరిశీలించారు. కళ్యాణ సాయి గార్డెన్ లో భూభారతి చట్టం అవగాహన కార్యక్రమం, ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ, వేసవి శిబిరాలకు క్రీడా సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కారు బోల్తా
## ఇద్దరికి గాయాలు



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** అచ్చంపేట పట్టణంలోని వైజంక్షన్ సమీపంలో అదుపుతప్పి కారు బోల్తా పడి ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు వస్తుండగా కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో ఇద్దరు గాయపడ్డారు. అచ్చంపేటకి చెందిన ఓ వ్యక్తి హైదరాబాద్ వెళ్లి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా శ్రీ మహాత్మ బసవేశ్వరుని జయంతి ఉత్సవాలు




**గద్వాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** సమాజంలో కుల,వర్ణ,లింగ వివక్షతను వ్యతిరేకించిన గొప్ప అభ్యుదయవాది శ్రీ మహాత్మా బసవేశ్వరుడని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం ఆవరణంలో బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని,బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,శ్రీ మహాత్మా బసవేశ్వరుడు కుల,వర్ణ,లింగ భేదాలు లేని సమసమాజ నిర్మాణం కోసం గళం విప్పి సమానత్వాన్ని ప్రబోధించి సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని పేర్కొన్నారు. మహిళలకు గౌరవస్థానం ఇవ్వడం, సాధికారత కల్పించడంలో ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. శ్రమకు గౌరవం,నీతి, నిష్ఠ,సత్యాన్ని బసవేశ్వరుడు తన జీవిత విధానంగా మార్చుకున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆదర్శాలను అనుసరించి,సమాజంలో మంచి మార్పుకు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆయన వచనాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,ఆర్డీవో శ్రీనివాసరావు,బిసి సంక్షేమ అధికారి రమేష్ బాబు,ఏఓ నరేందర్,అధికారులు,సంఘం సభ్యులు,కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగడు కరుణామయుడు
## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 30:** పాండురంగడు కరుణామయుడు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పట్టణం లోని బండ్లగేరి లో రుక్మిణీ పాండురంగ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను కొలిచిన వారికి కొంగు బంగారం పాండురంగడు అని ఆయన చెప్పారు. తల్లితండ్రుల ను మించిన దైవం లేదని, వారికి సేవ చేయడమే భగవంతుని సేవించిన దానికి ఎన్నో రెట్లు ఫలితం పొందవచ్చని చాటిచెప్పిన ఆ పాండురంగ స్వామి ఎంతో మహిమాన్వితమైన వారని మన మహబూబ్ నగర్ పట్టణం లో రుక్మిణీ పాండురంగ స్వామి విగ్రహాలు నేడు ప్రాప్రతిష్టి చేసుకోవడం , ఈ కార్యక్రమంలో నేను పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఎమ్మెల్యే గారికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శాంతన్న యాదవ్, డీలర్ రఘు, చిన్న, లీడర్ రఘు, రఘు, ప్రవీణ్ యాదవ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర క్షేత్రంలో ఆన్లైన్ సేవలను
## ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** అచ్చంపేట నియోజకవర్గం లోని ఉమామహేశ్వర క్షేత్రంలో బుధవారం ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆన్లైన్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ పుణ్యక్షేత్రంలో ఉన్న ఆన్లైన్ సేవ మాదిరిగానే శ్రీశైలం ఉత్తర ద్వారమైన ఉమా మహేశ్వర దేవాలయంలో ఆన్లైన్ సేవలను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సేవల ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల భక్తులతో పాటు విదేశాలలో ఉన్న భక్తులకు ఎంతో ఉపయోగం ఉంటుందని,భక్తులు వినియోగించుకోవాలని ఉమామహేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి,ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

## ఉపాధి హామీ ఉద్యోగుల
## వేతనాలు విడుదల చేయాలి

– ఎంపీడీవో కోటేశ్వర్‌కు వినతి



**నాగర్ కర్నూల్,( టౌన్ )ఏప్రిల్ 30ప్రజా జ్యోతి** పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలని నాగర్ కర్నూల్ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఉద్యోగులు బుధవారం ఎంపీడీవో కోటేశ్వర్ కు వినతిపదినం ఇచ్చారు. ఉపాధి హామీ ఉద్యోగులు,ఏపీవోలు,ఇంజనీరింగ్ ఫీల్డ్ అసిస్టెంట్లు గత నెలలుగా జీతభత్యాలు ఇవ్వడం లేదని వెంటనే తమ జీతాలు విడుదల చేయాలని, కుటుంబ పోషణ భారంగా మారిందని ఎంపీడీవోకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

## జోగులాంబ ఆలయాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాలతో పాటు
## పర్యాటకంగా అభివృద్ధి చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్




**గద్వాల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతోపాటు అన్ని అంశాలకు అంచనాలు సిద్ధం చేసి,వాటిని కార్యరూపంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో,దేవస్థాన అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ శ్రీలేఖ దేవస్థానం అభివృద్ధిపై పలు డిజైన్ ప్రతిపాదనలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాలతో పాటు, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దేవస్థానానికి సంబంధించి దిశానిర్దేశక బోర్డులు చారిత్రక ప్రాధాన్యతను ప్రతిబింబించేలా,పెద్ద అక్షరాలతో ఆకర్షణీయంగా రూపొందించేల,అంచనాను సిద్ధం చేసి ఒక వారంలోపుగా ఆర్ అండ్ బి శాఖకు అందించాలని అన్నారు. పుల్లూర్ జంక్షన్, అలంపూర్ చౌరస్తాలో “శక్తిపీఠం” మాన్యుమెంట్‌ను రూపకల్పన చేసి,తక్కువ నిర్వహణతో ఉండే ల్యాండ్‌స్కేపింగ్, రైలింగ్ కోసం అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. బస్ స్టాప్ ప్రజెంటేషన్‌లో చూపిన డిజైన్ ప్రకారమే నిర్మాణం,ఖర్చు అంచనాతో అమలు చేయాలన్నారు. ఆలయానికి వెళ్లే రహదారి అభివృద్ధి, సంగమేశ్వర,పాపనాశి ఆలయాలకు వెళ్లే అప్రోచ్ రోడ్లకు తగిన అంచనాలను సిద్ధం చేసి,నిర్మాణాన్ని దేవాదాయ శాఖ ద్వారా అమలు చేయాలని అన్నారు. సంగమేశ్వర ఆలయంలో పచ్చదనం పెంపుదల, ల్యాండ్‌స్కేపింగ్‌కు అవసరమైన చర్యలు తీసుకోవాలని పురావస్తు శాఖను సూచించారు. పచ్చదన సంరక్షణకు నీటి సరఫరా, తాగునీటి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు .ప్రతీ అంశానికి తగిన విధంగా ఖర్చు అంచనాలను సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందజేసి, వెంటనే అమలు ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు,ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి,ఆర్కిటెక్ శ్రీలేఖ,కేంద్ర పురావస్తు శాఖ అధికారి రోహిణి పాండే,ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్,మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, విద్యుత్ శాఖ ఎస్.ఈ. తిరుపతి రావు, ఆర్ అండ్ బి ఈ.ఈ ప్రగతి,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల



**అడ్డాకుల. ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఆవుల రవికుమార్ గౌడ్ , ఆవుల సుజాత కూతురు భార్గవి శివకుమార్ గౌడ్ ల వివాహ వేడుకలలో బుధవారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి, ఉద్యమ నాయకులు పొన్నకల్, మహమూద్, చంద్రమోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఖాజా గోరి, నాయకులు దేవేందర్ రెడ్డి, షఫీ, మహేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బొడ్డు రమేష్, జహంగీర్ గోరి, బాబు, పాల్గొన్నారు.


## అంగన్వాడీలకు సెలవులు ప్రకటించిన ప్రభుత్వం



**నాగర్ కర్నూల్,(టౌన్) ఏప్రిల్ 30.ప్రజా జ్యోతి** అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. నేటి నుంచి (మే 1 నుంచి) నెల రోజులు వేసవి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. సెలవుల్లో చిన్నారులకు,గర్భిణీలకు, బాలింతలకు టేక్ హెూమ్ రేషన్ ద్వారా గుడ్లు, సరుకులు సరఫరా చేయనుంది,అంగన్వాడీ టీచర్లు సెలవు దినాలలో ఇంటింటి సర్వే వంటి విధులు నిర్వహించాలని ఆదేశించింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

– పిలిస్తే నేనున్నానని పలికే నాయకుడు



**మహబూబ్నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 30** ఉమ్మడి గండీడ్ మహమ్మదాబాద్ మండలాలలో బుధవారం నాడు పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఆశీర్వదించాడు అనంతరం వారు మాట్లాడుతూ. మా కార్యకర్తలకు నాయకులకు ఎక్కడైనా ఏ ఆపదలో అయినా నేనున్నాను అంటూ పిలిస్తే చాలు పలుకుతానన్నట్లు అయినా ఏ కార్యక్రమంలోనైనా ముందుంటానని ఆయన తెలిపారు. ఏ విషయంలోనైనా నేనున్నా అంటూ కార్యకర్తలకు నాయకులకు మనోధైర్యాన్ని ఇస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి. పరిగి మాజీ ఏఎంసి చైర్మన్ సురేందర్. పిరంపల్లి రాజు. మాజీ ఉపసర్పంచ్ బాలరాజ్ కుమ్మరి చిన్నయ్య. బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యక్షిడెంట్‌లో చనిపోయిన నర్సింగ్
## విద్యార్థినీలకు ఎక్షగ్రేషియా చెల్లించాలి: డాక్టర్ ప్రేమ్ కుమార్



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 30:** గద్వాల్ పట్టణంలో జరిగిన ఘోర ప్రమాధంలో చనిపోయినా నర్సింగ్ విద్యార్థినిలకు 25 లక్షల రూపాయల ఎక్షగ్రేసియ చెల్లించాలని సామజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నర్సింగ్ విద్యార్థులకు సరియైన హాస్టల్ వసతి లేదని కాలేజీ నుండి రవాణ సౌకర్యం సరిగా లేదని ఎటువంటి ప్రత్యేక వాహనం లేకుండా విద్యార్థినిలు తీవ్రఇబ్బంధులకు గురి అవుతున్నారనికాలేజీ నుండి రవాణ సౌకర్యం సరిగా లేదని ఎటువంటి ప్రత్యేక వాహనం లేకుండా విద్యార్థినిలు తీవ్రఇబ్బంధులకు గురి అవుతున్నారని ప్రమాధంలొ మరణించిన విద్యార్థుల కుటుబం తీవ్ర విషాదం మిగిలిందని గాయ పడ్డ విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించి చనిపోయిన విద్యార్థినీ ల కుటుంబాలకు 25 లక్షల రూపాయల ఎక్షగ్రెయిసియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి గవర్నమెంట్ ఉద్యోగం ఇవ్వాలని గాయపడిన విద్యార్థినీ కి ఆర్థిక సహాయం చెయ్యాలని డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

## గ్రామంలో వీధిలైట్లు లేక మూగబోయిన వీధులు

– 20 రోజులు అయిన పట్టించుకోని గ్రామ సెక్రెటరీ – 15 నెలలు నుండి ఎలాంటి అభివృద్ధి లేదు

– ఇంతకుముందు ఉన్న సెక్రెటరీ లు మంచిగా పని చేసేవారు – బిమాకు ఈ సెక్రెటరీ వద్దు అంటున్న గ్రామ ప్రజలు

– సెక్రటరీ పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో 20 రోజుల నుండి వీధిలైట్లు లేక మూగబోయిన వీధిలు. అసలే వేసవికాలం ఈ వేసవి కాలంలో పాములు,తేలు,ఎక్కువ వచ్చే అవకాశాలు ఉన్నాయి వీధిలైట్లు లేకపోతే విషపురుగులు కొరికితే ఎవరు బాధ్యత వీధిలైట్లు వేయాలని గ్రామ ప్రజలు ఎనో సార్లు చెప్పినప్పటికీ నిర్లక్ష్యగా వేస్తాను అంటాడు కానీ వేయడం లేదు,వీధుల్లో ప్రజలు నీళ్లు చల్లుతూన సమయంలో వీధిలో ఉన్న ప్రజలు ఒకరి ఒకరు కొట్లాడుతూ ఉంటే కూడా పట్టించుకోవడం లేదు. గ్రామానికి సంబంధించినటువంటి ట్యాంకర్ రంద్రాలు పడి ఆరు నెలలు అవుతున్న పట్టించుకోవడం లేదు సెక్రటరీ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు పోతాడో ప్రజలకు తెలియదు. ఎందుకంటే ఆయన ఉండేది కర్నూల్ లో ప్రజలు ఏమన్నా అడుగుతే నేను కర్నూల్ నుండి రావాలి కదా అంటాడు ఈ సెక్రటరీ మా గ్రామానికి వచ్చి15 నెలలు అయితుంది అప్పటినుండి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి లేదు ఇంతకుముందున్నటువంటి సెక్రటరీ లు ఈ విధంగా వ్యవహరించేవారు కాదు. వీధి వీధిలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకునేవారు,కానీ ఈ సెక్రటరీ వీధుల్లో తిరగడం లేదు సమస్యలను పట్టించుకోవడం లేదు. ప్రజలు గట్టిగా ప్రశ్నిస్తే గ్రామపంచాయతీలో డబ్బులు లేవు పని చేయడానికి అంటాడు ఇతర గ్రామ సెక్రటరీలు ఏ విధంగా చేస్తున్నారు మీరు ఎందుకు చేయడం లేదు అంటే నేను డబ్బులు పెట్టలేను అని చెబుతాడు. ఇంత చిన్న గ్రామం అయినప్పటికీ రామని అభివృద్ధి చేయలేని సెక్రెటరీ ఎందుకు,కానుక ఈ సెక్రటరీ మాకు వద్దు అంటున్న గ్రామ ప్రజలు. ఈ సెక్రటరీ పై కలెక్టర్ చర్యలు తీసుకొని సక్రమంగా పని చేసే విధంగా చేయాలని అంటున్నా ప్రజలు.



# కొత్తూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

- ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- ముదిరాజుల అభివృద్ధికి సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం
- యశస్విని రెడ్డికి ఘన స్వాగతం పలికిన ముదిరాజులు గ్రామ ప్రజలు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని కొత్తూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవం. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు. బోనమెత్తిన ఎమ్మెల్యే. ముదిరాజుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు అన్నారు. రాయపర్తి మండలం, కొత్తూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో బుధవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి, బోనం ఎత్తి,ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ముదిరాజులు ప్రజలు ఎదురేగి ఆమెకు మేళ తాళాలతో డప్పు చప్పుల్లతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు,అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలతో



గ్రామ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కొని అమ్మవారిని ప్రత్యేక మొక్కులు చెల్లించినట్లు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు, స్థానిక ప్రజలతో కలిసి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చెరువులను ఆధునీకరించడంతో మత్స్యకారులకు ఉపాధి మెరుగు పడిందన్నారు, మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తున్న దని,గ్రామస్తుల కోరిక మేరకు ఆలయానికి ఉచిత విద్యుత్ అందించి, మరియు ఆలయ అభివృద్ధి కీ కృషి చేస్తానని అన్నారు,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రారంభించిందని,నియోజకవర్గ ప్రజలందరికీ ఏ సమస్యలు ఉన్న నేరుగా తమకు తెలియపరచాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య, మరియు మండల ముఖ్య నాయకులు, ముదిరాజ్ సంఘం సోదరులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే భూ భారతి: ఎమ్మెల్యే





**నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టం భూభారతియని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండ, నర్సంపేట, నల్లబెల్లి మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో బుధవారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతో మంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించి నట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తు స్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ జయంతి రోజున భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025 ను ప్రారంభించిందని, ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా భూభారతిలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు. ఏదైనా

### సాదాబైనామాల పరిష్కారానికి మార్గదర్శకాలు : కలెక్టర్

సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి/సబ్ కలెక్టర్‌కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు. ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులతో కూడిన మ్యాప్ పొందుపరచనున్నట్లు చెప్పారు. ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు,ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్,రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు,ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ కూలంకషంగా వివరించారు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి, పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులలో రైతులు, ప్రజల భూ సమస్యలకు సంబంధించిన సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి గోవింద రాజన్,వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ లు ఎంపిడివో లు , పిఏసీఎస్ చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# అరులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

- పేదల కాలనీలో కనీస సదుపాయాలు కల్పనకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి
- ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతికి వినతి



**నర్సంపేట,ఏప్రిల్,ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అరులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.నర్సంపేట పట్టణంలో పేదలను నివసించే కాలనీలకు ప్రత్యేక నిధులు కేటాయించి కనీస వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈరోజు ఎంసిపిఐ (యు) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిసి మెమోరాండం సమర్పించారు ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చెంది జనాభాపరంగా విపరీతంగా పెరుగుతున్నదని అదే స్థాయిలో కనీస వసతులు లేవని అందులో ముఖ్యంగా పేదల నివసించే కారల్ మార్క్స్ కాలనీ జ్యోతి బస్ నగర్ తదితర ఏరియాల్లో అంతర్గత రోడ్లు డ్రైనేజీ కాలువలు మంచినీటి నల్లాలు లేక అనేక అవస్థలు పడుతున్నారని గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పేదల కాలనీలో ఈ ప్రభుత్వంలోనైనా మెరుగుపడతాయని ఆశపడితే ఇంతవరకు కనీస దృష్టి పెట్టకపోవడం ఆందోళనకరమని అలాగే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో సైతం పారదర్శకత లోపించిందని అరులైన నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా ప్రక్రియ చేపట్టారని ఇది సరైన చర్య కాదని ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న అరులందరికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి ప్రాధాన్యత క్రమంలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, యుపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, పట్టణ నాయకులు ముప్పారపు రాజేందర్, బైరబోయిన నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**వర్ధన్నపేట ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహంలో గల పాఠశాలలో 2024-2025 విద్య సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా,నిర్వహించిన ఎస్ ఎస్ సి, పరీక్ష ఫలితాలలో గిరిజన బాలికల వసతి గృహ పాఠశాల విద్యార్థులు వందకి 100% ఉత్తీర్ణత సాధించారని, కొందరు విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించి ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాస్ తెలిపారు. అత్యధికంగా మనవత్ దీపిక 516. వేముల తేజశ్రీ 503. మార్కులు సాధించినందుకు గాను ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ... ఉపాధ్యాయులు బోధించిన బోధనని శ్రద్ధ వినయం తో విని ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాందాస్ వెంట ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నెక్కొండ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని దీక్షకుంట గ్రామంలో మహిళా ఐకెపి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దీక్షకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు కుమారస్వామి మహిళా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రైతు వేదిక వద్ద రైతు కల్లాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మెరుగు కుమారస్వామి మాట్లాడుతూ రైతులతోపాటు మహిళా సంఘాలు ఐకెపి సెంటర్లో ప్రతి రైతు వడ్లను గుర్తింపు పొందిన సెంటర్లలో నేరుగా వడ్లను అమ్ముకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సబ్సిడీతోపాటు కొనుగోలు చేసిన వెంటనే పది రోజుల్లో నేరుగా రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని వివిధ ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్మకూడదని ఆయన అన్నారు.. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు చాలా నష్టపోయారని ఏదైనాప్పటికీ రైతులు నేరుగా ఐకెపి సెంటర్లో అమ్మాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ ఐకెటి సంఘాలు , రైతులు మాజీ ఎంపిటిసి అనంతగిరి సూరయ్య, కోదాటి వెంకటేశ్వర్లు, ధోనికైన సూరయ్య, అనంతగిరి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం, హమాలీ రాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర పనుల్లో వేగం పెంచాలి

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి) :** పుష్కర పనులలో వేగం పెంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి కాళేశ్వరంలో వివిఐపి ఘాట్, గోదావరి ఘాట్, 100 గదుల సత్రం మరియు వైద్యశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరిలో వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని సూచించారు. సమయం చాలా తక్కువగా ఉందని, ఆశించిన స్థాయిలో ఇప్పటి వరకు పనులు జరగలేదని అధికారులు గుర్తించి నిర్దిష్ట కార్యాచరణతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పంచాయతి రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, దేవాదాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఎస్ఎస్‌సి ఫలితాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు




- టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ సరిత
- 100% ఉత్తీర్ణతతో రాయపర్తి సోషల్ వెల్ఫేర్ ఘనవిజయం

**రాయపర్తి, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి :** ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాలలో రాయపర్తి లో మెరిసిన రత్నమాలికలు ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థినులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులతో ప్రతిభను చాటారు. ఎస్ ఎస్ సి ఫలితాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రాయపర్తి విద్యార్థినులు విజయకేతనం కనబరిచారు .జి వైశాలి 546 /600 . జి వైష్ణవి 541/00. పి వైష్ణవి 540 /600.డి వర్షిని తేజ 533 /600.కే వైష్ణవి 528 /600 మార్కులు సాధించి పాఠశాలకు టాపర్లుగా నిలిచారు. అదే విధంగా 500 మార్కులకు పైగా 23 మంది విద్యార్థులు సాధించారు 100% ఉత్తమ ఫలి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపి వారి విజయానికి కారణమైన ఉపాధ్యాయులకు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ .సరిత అభినందనలు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాల్లో 'డిస్నీల్యాండ్' విద్యార్థుల విజయ దుందుభి





**దామెర, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. వరుసగా 20వ సారి తమ సత్తా చాటి విజయ కేతనం ఎగురవేశారు. ఇందులో విద్యార్థులు తుత్తురు హర్షిని, బానోత్ శ్రీమాన్ లు 569 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. అలాగే 500 ఆపై మార్కులు 47 మంది విద్యార్థులు సాధించారు. 133 మంది విద్యార్థులకు గాను 130 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణం అని యాజమాన్యం తెలిపారు. ఇంతటి అద్భుత విజయాలను సాధించిన విద్యార్థులను, బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను పాఠశాల వ్యవస్థాపకులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మి నివాసం, డైరెక్టర్స్ శోభారాణి,రాకేష్ భాను, దినేష్ చందర్ లు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందించారు.

# సేవా దృక్పథం కలిగి ఉండాలి

- కళాకారుని కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందచేత
- కెవిపిఎస్ మండల నాయకులు బాణాల ఎల్లయ్య



**మరిపెడ, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి) :** ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో కలిగి ఉండాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మరిపెడ మండలం నాయకులు బాణాల ఎల్లయ్య అన్నారు.బుధవారం మరిపెడ మండలంలోని తాళ్ల ఉకల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారుడు పుల్లూరు దేవయ్య కుటుంబానికి బాణాలు ఎల్లయ్య 25 కేజీల బియ్యం, నునే డబ్బా అందించారు.దేవన్న ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎల్లయ్య కోరారు.ఈ కార్యక్రమంలో బాణాల శైలజ,దేవయ్య కుటుంబ సభ్యులు పుల్లూరి పద్మ, క్రాంతి,తదితరులు ఉన్నారు.

# అయినవోలు దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగి మైనుద్దీన్ మృతి తీరని లోటు

- ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి



**రాయపర్తి, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండల కేంద్రంలో అయినవోలు దేవస్థానం రిటైర్డ్ ఉద్యోగి ఎండీ మైనొద్దీన్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన రాయపర్తి మండల ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ పార్టీ ముఖ్య నాయకులు ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, ఉబ్బని సింహాద్రి, ఎండీ యూసఫ్, ఉబ్బని మధు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సిలో ప్రథమ ర్యాంకు అమ్మాయి



**నర్సంపేట, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణం యందు జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు సిహెచ్ శ్రావణి 553 తో ఉత్తీర్ణత పొందారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ యందు నర్సంపేట మండలం 12 ఉన్నత పాఠశాలలో ఉండగా మా పాఠశాల యందు 78 మంది బాలురు బాలికలు ఉండగా 72 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షల యందు ఉత్తీర్ణత పొందడం, అన్ని పాఠశాలల కంటే మా పాఠశాలకు ఎక్కువ మార్కులతో మా విద్యార్థిని ఉత్తీర్ణులు కావడం,మా పాఠశాలకు గర్వకారణం అని తెలిపారు. ఇట్టి ఫలితాలకు విద్యార్థి విద్యార్థులకు విద్యాబోధన యందు సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ విద్యాభారతి పాఠశాలలో 100% ఉత్తీర్ణత

### 558 మార్కులతో జి పృధ్విరాజ్



తుంగతుర్తి, ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి): శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి మల్లయ్య తెలిపారు. మొత్తం పాఠశాలలో 15 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అందులో 558 మార్కులతో గోపగాని పృథ్వీరాజ్. జి తేజస్విని 532 మార్కులు కే ఐశ్వర్య 508 మార్కులు సాధించారని తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

## పది ఫలితాల్లో మెరిసిన తుంగతుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యార్థులు

**565 మార్కులతో పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన పి. సిరి చందన**

### అభినందించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు



తుంగతుర్తి, ఏప్రిల్ 30,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలు 100% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు. పాఠశాలలో మొత్తం 79 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అందులో పి. సిరి చందన 565 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం,పాఠశాలలో మొదటి స్థానం సాధించగా, 553 మార్కులతో గుండగాని నందిని ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల సంధ్యారాణి, ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులు అభినందించారు.

## అక్షయ తృతీయ సందర్భంగా కోదాడలో సందడి

### ఓరుగంటి నారాయణ ధనలక్ష్మి అండ్ సన్స్ జ్యూయలరీస్ షో రూమ్ లో అక్షయ తృతీయ సందడి

కోదాడ టౌన్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి): అక్షయ తృతీయ సందర్భంగా బంగారం కొనుగోలు దారులతో బంగారం షో రూమ్ లు కళకళలాడాయి. కోదాడ పట్టణంలో అతిపెద్ద షో రూమ్ అయినా ఓరుగంటి





నారాయణ ధనలక్ష్మి అండ్ సన్స్ జ్యూయలరీస్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో ఎంత బంగారం కొంటే అంత వెండి ఫ్రీ అంటూ ప్రత్యేకమైన ఆఫర్ పెట్టడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బంగారాన్ని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు ఓరుగంటి వెంకట బ్రహ్మం, రాము, నవీన్ కుమార్, నిఖిల్ లు మాట్లాడుతూ తాము గత 20 సంవత్సరాలుగా కోదాడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు నూతన డిజైన్లతో వజ్రాలు, బంగారం, వెండి ఆభరణాలు అందిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని, ఆదరణను పొందుతున్నామని తమను ఆదరిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వజ్రాభరణాలపై ఐదు శాతం డిస్కౌంట్ ఇస్తున్నందున ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రం అభినందనియం

### – కేసారం కృష్ణరెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): తన తల్లి ఆవుల బుచ్చమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం




అభినందనియమని కేసారం కృష్ణరెడ్డి అన్నారు. మండలంలోని జగత్ పల్లి గ్రామంలో గ్రామ బూత్ అధ్యక్షుడు ఆవుల మచందర్ అమ్మ ఆవుల బుచ్చమ్మ జ్ఞాపకార్థం గ్రామములో చలివేంద్రం బుధవారం ప్రాంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసారం కృష్ణరెడ్డి బైరు వెంకటేష్ గౌడ్ అనిల్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

### ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి): అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని దాన్యము






కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, నకిరేకల్ మండలాలలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ నల్గొండ మండలం, చందనపల్లి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఈ కేంద్రంలో అన్ని సౌకర్యాలు బాగానే ఉన్నప్పటికీ లారీలను పెంచాల్సిన అవసరం ఉందని, అందువల్ల మరో రెండు వాహనాలను పెంచి త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా నాణ్యత ప్రమాణాలతో తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు. ఆర్జాల బావి ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ సందర్భంగా ఎక్కువ ధాన్యం కుప్పలు గుర్తించిన జిల్లా కలెక్టర్ త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు గాను మరో 5 వాహనాలను పెంచాలని, 10 రోజుల్లో దాన్యం కొనుగోలు మొత్తాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా అకాల వర్షాలు వస్తున్నదృష్ట్యా కొనుగోలులో ఇబ్బందులు ఏర్పడి రైతులు నష్టపోకుండా కొనుగోలును వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు. రైతులు ఎట్టి పరిస్థితులలో నాణ్యత ప్రమాణాలతో కూడుకున్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దాన్యం తేమను పరిశీలించారు. అంతేకాక రైతులు తీసుకువచ్చిన పలు ధాన్యం కుప్పలను పరిశీలిస్తూ తాలు, చెత్తా, చెదారంలను పరిశీలించారు. రైతులు ఎలాంటి తాలు లేకుండా మట్టి పెళ్లలు, చెత్త లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తహసిల్దార్ హరిబాబు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# రబీధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేవు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో ధాన్యం కొనుగోలు సవ్యంగా సాగుతున్నదని, ఎలాంటి ఇబ్బందులు లేవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డికి తెలిపారు. రబీ ధాన్యం సేకరణ పై బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాలు ,నీటిపారుదల, ఆహార శాఖ మంత్రి ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం సేకరణ ,ధాన్యం సేకరణలో ఎదురవుతున్న సమస్యలను అడిగిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమాధానం ఇస్తూ దాన్యం సేకరణలో ఇప్పటి వరకు నల్గొండ జిల్లాలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు ధాన్యాన్ని వెంటనే అన్ లోడ్ చేసుకునే విధంగా ప్రతి మిల్లుకు రెండు వందల శాతం కేటాయింపులు చేయడం జరిగిందని వివరించారు.అయితే మిల్లుల సామర్థ్యం మేరకు ధాన్యాన్ని అన్లోడ్ చేసుకుంటున్నప్పటికీ, వ్యవసాయ మార్కెట్ గోదాములలో ధాన్యం ఉంచేందుకు అవకాశం ఇస్తే బాగుంటుందని, అందువల్ల దేవరకొండ సమీపంలో ఉన్న మూడు వ్యవసాయ మార్కెట్ గోదాములలో ధాన్యం ఉంచేందుకు అనుమతి ఇవ్వాలని ఆమె కోరారు. ఈ సీజన్లో రాబోయే రోజుల్లో రబీ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేకరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. జిల్లాలో వివిధ కారణాలతో సకాలంలో ధాన్యాన్ని అన్లోడ్ చేసుకొనని ఏడు మిల్లులను గుర్తించడం జరిగిందని, అందులో నాలుగు మిల్లులు సరైన సామర్థ్యం లేనివి గా గుర్తించామని, తక్కిన మూడింటికి అదనపు కేటాయింపులు ఇచ్చి ధాన్యాన్నీ సేకరిస్తున్నామని చెప్పారు. అలాగే లారీల సమస్యను అధిగమించేందుకు పోలీస్, ట్రాన్స్పోర్ట్ శాఖలతో సమన్వయం చేసుకుంటున్నామని, జాతీయ రహదారిపై పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని సమస్య లేకుండా చూస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం సేకరణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత




ప్రాధాన్యత ఇస్తున్న, ప్రతిష్టాత్మక పథకాలలో ఒకటని తెలిపారు. రానున్న 15, 20 రోజులు జిల్లా కలెక్టర్లు ,పౌరసరఫరాల, సంబంధిత శాఖల అధికారులందరూ ధాన్యం సేకరణకు అత్యంత ప్రాముఖ్యతనిచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని స్థాయిలోనే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది 15 రోజులు కష్టపడి పని చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందేందుకు పూర్తి చర్యలు తీసుకోవాలని, అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ రైతు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలని ,ఆకాల వర్షాలను దృష్టిలో ఉంచుకుని దాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. వీలైతే మధ్యంతర గోదాములలో సైతం దాన్యాన్ని ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దాన్యం సేకరణ పై వివిధ వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణమే వివరణలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వర్షం



వచ్చేందుకు అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడాన్ని వేగవంతం చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే టాబ్ ఎంట్రీ చేస్తే వెంటనే మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సూర్యాపేట నుండి నల్గొండ జిల్లాకు సన్న ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున ఈ విషయంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ను ఆయన ఆదేశించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కొంతమంది మిల్లర్లు వివిధ కారణాలతో హెచ్ ఎం పి, ఆర్ ఎన్ ఆర్, 1638 రకాల ధాన్యాన్ని నూకలు ఎక్కువగా అవుతున్నాయన్న సాకుతో సకాలంలో మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడంలేదని, అలాగే క్వింటాలకు ఐదారు కేజీల తరుగు తీస్తున్నట్లు తమ దృష్టికి వస్తున్నదని, మిల్లర్లు ఎట్టి పరిస్థితులలో తరుగు తీయవద్దని ఆయన ఆదేశించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో మే 15 వరకు అత్యంత ముఖ్యమైన కాలమని, ఈ సమయం మొత్తం అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలన్నారు. ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ ఆదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి ఫత్యా నాయక్ ,మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ధాన్యం కొనుగోలు వారం రోజులు పూర్తి చేయాలి

### గోరింకలపల్లి లో ధాన్యం కొలుగోలు కేంద్రం ఆకస్మిక తనిఖీ

### ధాన్యం నాణ్యత ప్రమాణలపై రైతులకు అవగాహన కల్పించాలి

### అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నకిరేకల్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వారంలో



కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. నకిరేకల్ మండలం గోరింకల పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలిస్తూ దాన్యంలో ప్రేమ శాతాన్ని తాను చెత్తాచెదారం చరిత్ర అన్నిటిని ప్రత్యక్షంగా పరిశీలించారు అకాల వర్షాలు వచ్చేసి సూచన ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపాలని నిర్వాహకులకు తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ఉందేందుకు సరైన తేమశాతంతో తీసుకురావాలని తెలిపారు. నిర్వాహకులు



అకాల వర్షాలు వస్తే ముందస్తుగానే అవసరమైనటువంటి టార్పాలను సేకరించుకునే అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం సేకరణ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కటిక చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధనపు కలెక్టర్ నారాయణ అమిత్,ఆర్ డి ఓ అశోక్ రెడ్డి,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండలం లో పదవ తరగతి ఫలితాల్లో 96.6 శాతం ఉత్తీర్ణత

తుంగతుర్తి,ఏప్రిల్ 30,(ప్రజా జ్యోతి):



మండలంలో పదవ తరగతి ఫలితాల్లో 96.6 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మండలంలో 533 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో 512 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ బీసీ గురుకుల పాఠశాలకు చెందిన కే.సాయిరెడ్డి 570 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన పి. సిరి చందన 565 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన గోపగాని పృథ్విరాజ్ 558 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచాడు. మండలంలో శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల వెలుగుపల్లి జిల్లా ఉన్నత పాఠశాల, తెలంగాణ రెసిడెన్షియల్ బీసీ గురుకుల పాఠశాల,ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక తరగతుల వల్లనే ఉత్తీర్ణత సాధించగలిగామని అన్నారు.



# జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ప్రారంభం

- **నమ్మకంతో కూడిన నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలి**
- **జిఎంఏ ఇన్ ఫ్రా డెవలపర్స్ దినదినాభివృద్ధి సాధించాలి**
- **మై హోమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు**

కోదాడ టౌన్ ,ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి): వినియోగదారుల నమ్మకానికి అనుగుణంగా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టి నిర్మాణరంగంలో రాణించాలని మై హోమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణం ప్రమీల టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఏ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్ తో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో సంస్థ బ్రోచర్ ను ఆవిష్కరించి



మాట్లాడారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో రాణించాలంటే నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తి ముఖ్యమని వినియోగదారుల ఆలోచనలు, నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ దినదినాభివృద్ధి సాధించాలన్నారు. గుడిబండ రోడ్డు లో గల తమ కార్యాలయంలో జిఎంఏ సంస్థ వారు నూతన భవనాన్ని పూర్తి నాణ్యతతో నిర్మించి సకాలంలో అందించినందుకు గాను వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్, అల్తాఫ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌశిక్, రాజశేఖర్, అశోక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం

### తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 29: కామారెడ్డి బీబీపేట్ మండల కేంద్రంలో ఈ ఆదివారం ఉదయం 09 గంటల నుండి కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ వాసవి క్లబ్ ల సాహకారంతో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,మండలంలో ఉన్న అన్ని గ్రామాల రక్తదాతలు రక్తదానానికి ముందుకు రావాలని శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ఈ రోజు ఆవిష్కరించడం జరిగిందిఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ఈ శిబిరంలో రక్తదాతలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.సమాజ సేవకులు వేలాది మంది ఆడపిల్లల వివాహాలకు పుస్తే మట్టే లను అందజేసిన మానవతావాది తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాతలకు స్టీల్ వాటర్ బాటిల్ మరియు ప్రశంస పత్రాలను కీ చైన్ లను అందజేయడం జరుగుతుంది అన్నారుఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్ ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నీల బాలు వాసవి అధ్యక్షుడు నాగభూషణం కోశాధికారి,రెడిశెట్టి నాగభూషణం మాజీ డిప్యూటీ గవర్నర్ దుద్దెల విశ్వ ప్రసాద్,బచ్చు రామచంద్రం మరియు అంతర్జాతీయ వాసవి కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్ పాల్గొన్నారు

## అక్షయ తృతీయ సందర్భంగా అన్నదానం

### – సేవ చేయడంలోనే తృప్తి






కామారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 30: కామారెడ్డి అక్షయ తృతీయ రోజున పురస్కరించుకొని కామారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్రహ్మానంద రెడ్డి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసపత్రి వద్ద వందమందికి అన్నదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షయ తృతీయ రోజున బంగారం కొంటే కలిసి వస్తుందని చాలామంది డబ్బున్న వ్యక్తులు బంగారాన్ని కొనుగోలు చేస్తారని అలా కాకుండా పది మందికి అన్నదానం చేస్తే వారి దీవెనలే బంగారంగా ఉంటుందని భావించి బుధవారం ఇక్కడ అన్నదానం చేయడం జరిగిందన్నారు. సేవ చేయడంలోనే తృప్తి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మినుకూరి స్రవంతి సిద్ధంశెట్టి వేణు శ్వేత ఇందూరి రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా బసవేశ్వర 892 వ జయంతి వేడుకలు



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 30: కామారెడ్డి అభ్యుదయ విశ్వగురువు సమానతావాది కుల మత వర్గ లింగ భేదాలను ప్రశ్నించిన మొట్టమొదటి సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వరుని 892 వ జయంతి వేడుకలను బుధవారం అక్షయ తృతీయ నాడు వీర శైవ లింగాయత్ ల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళ్యాణి గ్రామానికి వెళ్ళే దారిలో ఫైర్ స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బసవేశ్వరుని విగ్రహానికి వీరశైవ లింగాయత్ జంగమ ల ఆధ్వర్యంలో నీలకంటేశ్వర ఆలయ పూజారి పెద్ద సంగప్ప ప్రత్యేక పూజలు చేసి టెంకాయలు కొట్టి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నాటి సమాజంలో కుల వ్యవస్థ వర్ణ విభేదాలను లింగ వివక్షతను తీవ్రంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని కొనియాడారు లింగాయత్ ధర్మాన్ని స్థాపించి సామాజిక సమానత్వానికి కృషి చేసిన మహనీయుడు బసవేశ్వరుడు అని అయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచు కోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ జంగమ అద్యక్షులు ముత్తీ వీరప్ప, ప్రధాన కార్యదర్శి కపిల బసప్ప, గౌరవ అధ్యక్షులు పెద్ద సంగప్ప సలహాదారులు నాయకోటి శేఖర్ వీర శైవ లింగాయత్ సభ్యులు ముత్తి రామప్ప, అశోక్ మఠం శివ వీర ప్రసాద్ అనిల్ కుమార్ మహిళలు రాధిక శాంత తదితరులు పాల్గొన్నారు

## టెన్త్ ఫలితాలలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 30 కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నేడు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. 600 మార్కులకు గాను పాఠశాల విద్యార్థిని శ్రీహర్ష 539 మార్కులు, దివ్య 530, తమ్బిన్ 523, మదిహనాజ్ 509 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారని పాఠశాల హెడ్మాస్టర్ గంగాకిషన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఆ పాఠశాలలో విద్యార్థులు ప్రభంజనం




సదాశివ నగర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 30 సదాశివ నగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు ఆ జిల్లా పరిషత్ హై స్కూల్లో పదో తరగతి విద్యార్థులు 19 మంది విద్యార్థులకు గాను 19 మంది విద్యార్థులు ఉత్తీర్ణ సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ తెలిపారు విద్యార్థుల కృషి తల్లిదండ్రుల సహకారంతో మరియు ఉపాధ్యాయులు పాఠశాలలో సక్కగా బోధించడం జరిగింది. పాఠశాలల విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవడంతో ఈ ఘనత సాధించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ అన్నారు బొంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో 19 మంది గాను 19 మంది పాస్ కావడం పాఠశాలలో ప్రతి ఒక్క ఉపాధ్యాయుని పాత్ర కీలకమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకేశ్వర్ అన్నారు

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి – ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు – ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు
- ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల





కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 30. యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, జిల్లా కలెక్టర్ అధికారులు తాడ్వాయి మండల కేంద్రం నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతా అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం ప్యాడీ క్లీనర్స్, టార్ పాలిన్ లు, తూకం వేసే యంత్రాలు, తేమ కొలిచే మిషన్ లు సమకూర్చడం జరిగిందని, అలాగే వేసవి కాలంలో కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 446 కొనుగోలు కేంద్రాల ద్వారా 22785 మంది రైతుల నుండి 181776 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో 59,354 మెట్రిక్ టన్నుల దొడ్డ రకం, 1,22,422 మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అకాల వర్షం వలన ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు టార్పాలిన్ లను సమకూర్చడం జరిగినది. కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేసి ఆయా మిల్లులకు సరఫరా చేయడం జరుగుచున్నదని తెలియజేశారు. ఇప్పటి వరకు 101038 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నకు 234.41 కోట్ల రూపాయలు ఆయా రైతులకు చెల్లించడం జరిగిందని, 5315 మంది రైతుల వద్ద కొనుగోలు చేసిన సన్నరకం వడ్లకు 25.89 కోట్ల బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

### – రైతులకు భూమి హక్కులు, రికార్డు సవరణలపై సమగ్ర సమాచారం అందించిన కలెక్టర్






రాజంపేట ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ క్రమంలో బుధవారం రాజంపేట రైతు వేదిక వద్ద నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని, చట్టం యొక్క వివిధ అంశాలను వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, సెక్షన్ 4 ప్రకారం హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ, భూమి హక్కులు ఉండి రికార్డుల్లో లేని వారు ఒక సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెక్షన్ 5 ద్వారా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సౌకర్యం ఉందన్నారు. సెక్షన్ 6 కింద 2014 జూన్ 2 కంటే ముందు సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తులను ఆర్డీఓలు విచారించి, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని వివరించారు. ఈ సర్టిఫికెట్ ఆధారంగా రికార్డుల్లో నమోదు, పట్టాదారు పాసు పుస్తకం జారీ జరుగుతుందన్నారు. వారసత్వ భూముల మ్యుటేషన్ కోసం నిర్ణీత కాలంలో విచారణ జరుగుతుందని, పాసు పుస్తకాల్లో భూమి పటం, సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ ఆదేశాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓకు, ఆర్డీఓ తీర్పుపై అభ్యంతరాలు ఉంటే కలెక్టర్‌కు, ఆ తర్వాత భూమి ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అంతేకాక, రైతులకు భూదార్ కార్డులు ఆధార్ తరహాలో జారీ చేస్తామని, ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, గతంలో ధరణిలో 33 మాడ్యూల్స్ ఉండగా, భూ భారతి చట్టంలో 6 మాడ్యూల్స్‌తో భూమి సమస్యలను సులభంగా పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. గతంలో ధరణిలో అప్పీల్ సౌకర్యం లేక సివిల్ కోర్టుకు వెళ్లాల్సి ఉండేదని, కానీ ఇప్పుడు తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, భూమి ట్రిబ్యునల్‌లకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. సదస్సులో రైతులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పాక్స్ చైర్మన్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## 100% ఉత్తీర్ణత సాధించిన అడ్లూర్ ఎల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల




కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 30 కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు నేడు విడుదలైన పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. 538 మార్కులతో కీర్తిక స్కూల్ టాపర్గా నిలువగా, 537 మార్కులతో శ్రావ్య రెండో స్థానంలో నిలిచింది. పాఠశాలకు చెందిన విద్యార్థులు అందరూ 100% ఉత్తీర్ణత సాధించిన నేపథ్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ఐపిఎస్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 30. కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మే 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ.యం. రాజేష్ చంద్ర ఐ.పి.ఎస్ అన్నారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 30 కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం శుభం కన్వెన్షన్ హాల్లో కలదు పల్గొనున్న ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ పార్లమెంట్ సభ్యులు సురేశ్ కుమార్ శెట్కార్ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావ్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావ్ ఆగ్రో చైర్మన్ కాసుల బల్ రాజు మాజీ శాసన సభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు సయ్యద్ యూసూఫ్ అలీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలు అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్లు మాజీ జెడ్పీటీసీలు మాజీ ఎంపీపీ లు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ మాజీ మున్సిపల్ చైర్మన్ కామారెడ్డి

## ఘనంగా మహాత్మ బసవేశ్వర జయంతి

చేర్యాల,ఏప్రిల్ 30,(ప్రజాజ్యోతి): విశ్వగురువు మహాత్మా బసవేశ్వర జయంతిని వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో బుదవారం చేర్యాల పట్టణ కేంద్రంలో స్థానికి సాయి



బాబా గుడి ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజం చేర్యాల మండల అధ్యక్షులు బిజ్జ రాము మాట్లాడుతూ బసవేశ్వరుడు 12వ శతాబ్దానికి చెందిన ప్రముఖ శరణ,ధార్మిక నాయకుడని,లింగాయత్ ధర్మాన్ని స్థాపించి కుల,వర్గ విభేదాలను రూపు మాపడానికి,ప్రజా సమస్యలను బహిరంగన చర్చించుకోవడానికి మొట్ట మొదటగా పార్లమెంట్ విధానాన్ని ప్రవేశ పెట్టిన మహామేధావి అని అన్నారు.కాయకమే కైలాసం అని,కష్టపడి పనిచేసి ఫలితాన్ని,శాంతిని పొందవచ్చునని బోధన చేసిన బసవేశ్వరుని ప్రవచనాలు,సూక్తులు నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు నడిపూడి మఠం భవానయ్య,డివిజన్ కార్యదర్శి కంది ప్రసాద్,మండల కార్యదర్శి నరుల శంకర్,ఉమాపతి,సోమరాజు,మల్లికార్జున్,సోమయ్య,రాజమౌళి,కిరణ్,సిద్ధమ్మ,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పాములపర్తి హెవీ డ్రైవర్ యూనియన్ సభ్యులు

### సాయిలు కుటుంబానికి లక్ష రూపాయల అందజేత

మర్కూక్ ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి )
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన పిట్ల సాయిలు డ్రైవింగ్ చేస్తూ జీవనాన్ని గడిపేవారు 15 రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది



తోటి డ్రైవర్స్ కలసి ఒక లక్ష రూపాయలు పిట్ల సాయిలు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో చిన్న బోయిని లక్ష్మణ్ పిట్ల మహేష్ బోయిని రాజు కుమ్మరి కరుణాకర్ మ్యాకల శ్రీను మ్యాకల ఎల్లం పిట్ల ఆంజనేయులు కొట్టాల మహేష్ పెద్ద బోయిని అశోక్ లు కలిసి వారి కుటుంబానికి అందజేశారు.

## అకాల వర్షాలకు కవర్లు లేక రైతన్నలు ఇబ్బందులు

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జేరిపోతుల పెద్ద లక్ష్మణ్

చిన్నకోడూర్ ,ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):
మండల పరిధి ఆయా గ్రామాలలోని రైతులకు వరదలు ఇవ్వడం లేదు. ఇంతవరకు అకాల వర్షాలకు తడిసి ముద్దయిపోయిన పట్టించుకునే నాధులే కరువైపోయారని ఆవేదన





వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జేరీపోతుల పెద్ద లక్ష్మణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు పరదలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకముందే కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసిందన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచే రైతన్నలకు కన్నీటి బాధలు తప్ప ఎలాంటి ఉపయోగకారాలు పడత లేవని మండిపడ్డారు. వెంటనే రైతులకు కవర్లు ఇయ్యాలని కోరారు.

## వైభావోపేతంగా శ్రీ రుద్ర సహిత శత చండీయాగం

చేర్యాల, ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి): చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో ఐదు రోజులుగా శ్రీ భవాని రుద్రేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీ రుద్ర సహిత శత చండీయాగం కార్యక్రమానికి జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు.శత చండీ యాగం జరుపుకోవడం ఎన్నో జన్మల పుణ్యం అని చండీయాగ నిర్వాహకులు భైరవభట్ల చక్రధర్ ,నాగిళ్ళ హరికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం,మండల పార్టీ అధ్యక్షులు కొమ్మురవి ,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, మార్కెట్ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుల రాజు, తదితరులు పాల్గొన్నారు.



## సుల్తానకు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డు

రాయపోల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి
తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించి పోరాడిన ఉద్యమకారులకు, వివిధ రంగాలలో ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన సామాజిక కార్యకర్తలకు శ్రీకాంతా చారీ మెమోరియల్ అవార్డులు అందజేయడం జరిగిందని ఎమ్మెల్సీ మధుసూదన చారి, శ్రీకాంత్ చారి మాతృమూర్తి శంకరమ్మ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల




శ్రీనివాస్ గౌడ్, విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మదన్మోహన్, ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న అన్నారు. బుధవారం పెద్దబావి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్, బడంగ్ పేట్, బాలాపూర్ హైదరాబాద్ లో శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి గురించి చేసిన పోరాట పటిమను గుర్తించి ఎంతో మంది ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు చేశారని వారి త్యాగాలు వెలకట్టలేమని భావించి తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డును తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో నింగి నేల మేము సైతం సంస్థ వారు తెలంగాణ ఉద్యమకారులకు, వివిధ రంగాలలో సేవలు అదించిన సామాజిక ఉద్యమకారులకు అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 11 సంవత్సరాలు గడిచిన అమరవీరులకు, నిజమైన ఉద్యమకారులకు గుర్తింపు లేదన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రంలో ఎంతో మంది నాయకులు అధికారంలోకి వచ్చి పదవులు అనుభవిస్తున్నారు. శ్రీకాంతాచారి మాతృమూర్తి శంకరమ్మకు ఎన్నో హామీలను ఇచ్చి తీవ్ర అన్యాయం చేశారన్నారు. అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ కు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డును అందజేశారు. అనంతరం సుల్తాన ఉమర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు వివిధ రంగాలలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సామాజిక కార్యకర్తలకు నింగి నేల మేము సైతం సంస్థ వారు అందజేసిన శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ అవార్డును అందజేసిన నింగి నేల మేము సైతం సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నింగి నేల మేము సైతం ప్రతినిధులు కుందరం గణేష్ చారి,కృష్ణమ చారి,విష్ణుకిశోర్,వెంకట చారి,కానిస్టేబుల్ శ్రీనివాస్, కళాకారులు బాలు, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడితోనే సమాజంలో మార్పు అదనపు కలెక్టర్ నగేష్

### ఘనంగా బసవేశ్వర 892 జయంతి ఉత్సవాలు

మెదక్ (ప్రజాజ్యోతి), 30 ఏప్రిల్ :
సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులకు శ్రీకారం చుట్టిన




గొప్ప సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు.

కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ నగేష్, ముఖ్య అతిథిగా పాల్గొని బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బుధవారం బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఆయన బోధించిన అభ్యుదయవాద సంప్రదాయమే నేడు లింగాయత్ ధర్మంగా మారిందన్నారు. 12వ శతాబ్దంలోనే మహిళలకు సముచిన స్థానం కల్పించారని చెప్పారు.బసవేశ్వరుని సేవలను కొనియాడారు. సమాజ స్థాపన కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుని మరి ఆయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని కోరారు. మహాత్మ బసవేశ్వరుని జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ సమాజం ప్రధాన కార్యదర్శి వీరేశం, గౌరవాధ్యక్షులు ఆనందం ,కోశాధికారి ప్రభు ,సలహాదారు సిద్దన్న ,సంగమేశ్వర్,మరియు జంగమ సమాజం గౌరవ అధ్యక్షులు బసవలింగం కోశాధికారి పరమేశ్వర్ ,పట్టణ అధ్యక్షులు భీమప్ప ,సలహాదారులు బసవరాజ్, మహాలింగం, మహేష్ సతీష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా అక్రమ గంజాయి పట్టివేత

### అక్రమ గంజాయి రవాణా పై సంగారెడ్డి జిల్లా పోలీసుల ఉక్కు పాదం

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

జహీరాబాద్, ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి న్యూస్):
సిసియస్, జహీరాబాద్ పోలీసుల సంయుక్త ఆపరేషన్ లో సుమారు 20 లక్షల విలువ గల, 80 కిలోల నిషేదిత ఎండు గంజాయి సీజ్ చేశారు. వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు నిన్న తేది: 29-04-2025 నాడు సాయంత్రం అందాజ 6:00 గంటల సమయం లో సిసియస్ టీం, చిరాగ్ పల్లి ఎస్ఐ కే. రాజేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి మాడ్గి టి-రోడ్డు వద్ద జాతీయ రహదారి - 65 ప్రక్కన వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు నుండి కర్ణాటక వైపు అనుమానాస్పదంగా వస్తున్న ఒక టాటా ఇండిగో సియస్ కారు నెంబర్ %ూూ 28 ణజు% 3257 గల దానిని ఆపి తనిఖీ చేయగా అట్టి కారు డిక్కిలో గోదుమ రంగు కవర్ చుట్టిన 40 ఎండు గంజాయి ప్యాకెట్స్ కనిపించినవి. కారు డ్రైవర్ నిందితుని వివరాలు: జి.తిరుమలేష్ తండ్రి నరసింహులు, వయసు: 25 సం.లు, కులం: ముదిరాజ్, వృత్తి: ట్రాక్టర్ డ్రైవర్, నివాసం గోవిందాపూర్ గ్రామం, జహీరాబాద్ మండలం, సంగారెడ్డి జిల్లాగా గుర్తించారు.

వివరాలలోకి వెళితే నిందితుని దూరపు బంధు వైన బీదర్ నివాసుడు గుండప్ప చెప్పినట్లుగా రూపాయలు 50,000/- లకు ఆశపడిన నిందితుడు, టాటా ఇండిగో సియస్ కారు నెంబర్ %ూూ28ణజు%3257 లో 40 -ఎండు గంజాయి పాకెట్లును తీసుకొని, బాగ్దాల్ లో ఉన్న వినోద్ కు ఇవ్వడానికి వెల్లుతుండగా మార్గ మద్యలో అనగా చిరాగ్పల్లి గ్రామ శివారులో గల సహారా ధాబా వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న చిరాగ్పల్లి పోలీసులు అదుపు లోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. అట్టి 40 ప్యాకెట్ల ఎండుగంజాయిని తూకం వేయగా 79.75 కిలోలు ఉన్నది దీని విలువ సుమారు 20 లక్షలు ఉంటుందని అన్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని 40 - ఎండుగంజాయి ప్యాకెట్స్, నేరానికి వినియోగించిన కారు, ఒక



సెల్ ఫోన్ సీజ్ చేయడం జరిగిందని, నింది తున్ని రిమాండుకు తరలించడం జరుగు తుందని అన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా %ా-ఛీుఎ% నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి గంజాయి అక్రమ రావాణ చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ అభినందించారు.

## హిందూ సమాజంలో సాంఘిక అసమానతలు ఉండరాదు

### పీఠాధిపతులు శంకర్ స్వామి శాంతా ఆనంద

అల్లాదుర్గం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):
అల్లాదుర్గం.. హిందూ సమాజంలో సాంఘిక అసమానతలు ఉండరాదని పీఠాధిపతులు శంకర్ స్వామి, శాంతానంద, దేవగిరి మహారాజు లు అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించు సామాజిక సామరస్యత యాత్ర బుధవారం అల్లాదుర్గంలో చేరింది.. వీరికి అల్లాదుర్గమం మండల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ పీఠాధిపతులు శంకర్ స్వామి, శాంతానంద, దేవగిరి మహారాజ్ తదితరులు అల్లాదుర్గంలోని వివిధ దళితవాడలో తిరిగి, పూజలు నిర్వహించి, మంచినీళ్లు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇప్పటికీ ప్రస్తుతం హిందూ మతం ప్రపంచంలో అల్పసంఖ్యాక వర్గానికి చేరిందని దీనికి కారణం హిందూమతంలో అంటరానితనం, సాంఘిక అసమానతలు పాటించడం అన్నారు. దీంతో హిందూమతంలో ఐక్యత కోల్పోతుందని, ఇది భవిష్యత్తులో హిందూ మతానికి చాలా ప్రమాదకారిగా మారుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా హిందువులందరూ సమానమని తెలుసుకోవాలని %ఎ%కులాల వారిగా ఎవరి పని వారు చేసుకున్న కూడా సాంఘికంగా అందర్నీ సమాన దృష్టితో చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మం, సాయిలు, కృష్ణ, తదితరులున్నారు.



## శ్రీ రుద్ర సహిత శత చండీయాగం లో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

చేర్యాల,ఏప్రిల్30,(ప్రజాజ్యోతి):
చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో శ్రీ భవాని రుద్రేశ్వర స్వామిలయంలో నిర్వహిస్తున్న శ్రీ రుద్ర సహిత శత చండీయాగ



మహెూత్సవ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం చేర్యాల మండలంలోని పలు వివాహాది శుభకార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డులు పొందిన ఉద్యమకారులు


రాయపోల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి
మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో అమరుడు శ్రీకాంత చారి మెమోరియల్ అవార్డులను దౌల్తాబాద్. రాయపోల్ మండలాలకు చెందిన తెలంగాణ పోరాటంలో అనేక ఉద్యమాలు చేసి వారికి తెలంగాణ ఉద్యమకారుల అవార్డులు అందుకున్నారు. రాయపోల్ మండలం తిమ్మక్క పల్లి గ్రామానికి చెందిన ఇప్ప దయాకర్. దౌల్తాబాద్ మండలం తిరుమలపూర్ గ్రామానికి



చెందిన మాజీ జేఏసీ కన్వీనర్ ఉద్యమకారుడు సరవుగారి యాదవ రెడ్డిలతో పాటు పలు గ్రామాలకు చెందిన ఉద్యమకారులకు శ్రీకాంతాచారి మెమోరియల్ అవార్డులను ప్రముఖ కళాకారుడు ఉస్మానియా యూనివర్సిటీ జెఏసి చైర్మన్ దరువు అంజన్న. ట్రస్ట్ మెమోరియల్ సభ్యులతో అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళి దశ ఉద్యమంలో శ్రీకాంత్ చారి అమరుని స్ఫూర్తితో ముందుకు సాగుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తిన ఎగిసిపడేలా శ్రీకాంత్ చారి త్యాగం వేద కట్టలేనిదని వారు పేర్కొన్నారు. సీమాంధ్ర పాలకులను ఎదిరించి తెలంగాణ సాధించుకున్న విషయాన్ని వారు గుర్తు చేశారు.

## స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు సాయం

**జగదేవపూర్: ఏప్రిల్30(ప్రజాజ్యోతి)**
ఇటీవలే బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన మునిగడప వాస్తవ్యుడు కొత్తపల్లి



కుమార్ కుటుంబానికి తనతో 10వ తరగతి వరకు చదువుకున్న మునిగడప పాఠశాల 1995 బ్యాచ్ మిత్ర బృందం కలిసి కుమార్ కుటుంబానికి 23000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. కుమార్ కుటుంబంలో భూమిక (10 సం.), గౌతమి (9సం), భాను (5 సం) వయసు కలిగిన పిల్లలు మరియు భార్య శైలజ గారిని పరామర్శించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి భవిష్యత్తులో వారి పిల్లల చదువు కొరకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, డాక్టర్ నాగరాజ్, ఓంకార్ మహిపాల్ రెడ్డి, పాష, మహిపాల్, చందు, బాలరాజ్, నరేష్ పాల్గొన్నారు

## షాదీఖానా భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### ఎంఐఎం మండల అధ్యక్షుడు షేక్ రబ్బాని

జహీరాబాద్, ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి న్యూస్)
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రం లోని షాదీఖానా భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంఐఎం మండల అధ్యక్షుడు





షేక్ రబ్బాని కోరారు. మంగళవారం ముస్లిం షాది ఖానా పెండింగ్లో ఉన్న షాదీఖానా భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... షాదీఖానా నూతన భవన నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో మాజీ చంద్రశేఖర్ రావు హాయంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కోట నుండి 20 లక్షలు మంజూరైన నిధులు మంజూరు చేశారన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా షాదీఖానా పనులు పూర్తి చేయకపోవడం దారుణమన్నారు. కక్ష పూరితంగానే కాంగ్రెస్ లో చేపట్టిన పనులను అధికార పార్టీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. షాదీఖానా పనులు పూర్తి కాకపోవడంతో ముస్లింలు పెళ్లిలు చేసుకోవ డానికి ఇబ్బంది పడుతున్నారన్నారు.

# ఘనంగా ఎమ్మార్వో పదవీవిరమణ సన్మాన మహోత్సవం





**యాలాల్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** తహసీల్దార్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన అంజయ్య పదవీవిరమణ ఘనంగా సన్మాన మహోత్సవం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై,అంజయ్యపై ప్రశంసల వర్షం కురిపించారు, పదవిలో న్యాయంగా,నిజాయతీగా, కట్టుబాటుగా పనిచేసిన ఆయన సేవలు ఎనలేని వారని తెలిపారు. ఎమ్మార్వో అంజయ్య విశిష్ట సేవలను యువతకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు,ఈ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు భారీగా హాజరయ్యారు.అంజయ్యకు శాలువా పుష్పమాలలతో ఘనంగా సన్మానించారు.ఆయనతో కలిసి పనిచేసిన సహోద్యోగులు మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమం ముగింపులో ప్రతి ఒక్కరూ ఆయన సేవలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలీల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు భీమయ్య తదితరులు పాల్గొన్నారు,



## పరిగిలో ఘనంగా మహాత్మా

# శ్రీ బసవేశ్వర మహారాజ్ జయంతి

**- అభ్యుదయ వాది శ్రీ బసవేశ్వర మహారాజ్ లింగయ్యాత్**

**- హెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్**

**పరిగి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** దేశంలో వీర శైవని స్థాపించి భారతీయులలో ఎకతను ప్రతిపదించిప్రేమ సూత్రంతో జగత్ జ్యోతి మహాత్మా బసవన్న మహారాజ్ సమాజంలో కుల వ్యవస్థను వర్ణ భేదలను లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది శ్రీ బసవేశ్వర మహారాజ్ లింగయ్యాత్ ధర్మనీ స్వతంత్ర ధర్మం గా గుర్తించాలని పోరాడిన మహా గొప్ప జ్ఞానీ అందరు మనుసులు అందరు సమానమే చెప్పారని ఎల్ హెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ అన్నారు. యువత మహాత్మ బసవేశ్వర మహారాజ్ ఆశయాల సాధనకు కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్నపూర్ శ్రీనివాస్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, మూడవత్ రవీందర్, వీర శైవ లింగయ్యాత్ సంగం పరిగి నియోజకవర్గ సభ్యులు అనూష, విజయ్ కుమార్, ప్రవీణ్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల నిఘాలో గౌతాపూర్

**- ప్రజల సహకారంతో ఏది చేసిన సక్సెస్ అవుతుంది**

**- సిసి కెమెరాలను ప్రారంభించిన డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి**

**- మాజీ ఎంపిటిసి రూ 50వేల సాయం అభినీయం - తాండూర్ డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి**





**తాండూర్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** ఇక నేటి నుంచి గౌతాపూర్ గ్రామం సిసి కెమెరాల నిఘా నీడలో ఉండిపోతుందని దండు డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి సూచించారు. బుధవారం రోజు తాండూర్ మండలం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతాపూర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను రూరల్ సి ఐ నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో తాండూర్ డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి ప్రజల భాగస్వామ్యంతో గ్రామంలోని ప్రధాన ప్రాంతాలను కవర్ చేసే విధంగా 10 కెమెరాలు ఏర్పాటు చేయడం. గ్రామ సమీపంలోని ప్రధాన మెయిన్ రోడ్డు నుంచి రెండు వైపులా నిఘా ఏర్పాటు చేశామన్నారు. అలాగే గ్రామం లో దుర్గ మాత, వినాయక చౌవితి పండగలలో ఏవిధమైన ఘటనలు జరిగిన తక్షణం పుష్కారం కోసం సిసి నిఘా కెమెరా లను అమ ర్చామ న్నారు. కరన్ కోట్ నుంచి గౌతాపూర్ మధ్యన గల ప్రాంతాన్ని కూడ సిసి కెమెరాల నిఘాలో ఉంచమన్నారు. ఈ మధ్యకాలంలో గౌతాపూర్ గ్రామంలో జరిగిన ఘటనలను త్వరగా చెల్లించడం కోసం సీసీ కెమెరాలు పాత్ర ఎంతగానో ఉందన్నారు. పిల్లల అపహారణ, గొర్రెల దొంగ తనాలు వంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. సిసి కెమెరా ఏర్పాటు కోసం మాజీ ఎంపిటిసి సాయిరెడ్డి రూ 50 వేల ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. అలాగే నాగప్ప, మల్ రెడ్డి, రాజు పటేల్, పంచాయతీ కార్యదర్శి ప్రక్రోజి లను డిఎస్పి అభినందించారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు డిఎస్పి తో పాటు ఎస్ఐ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు శకుంతల, మేకలు గొర్రెల పెంపకం దార్ల సంఘం కార్యదర్శి వెంకటయ్య, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# భూ సమస్యల పరిష్కారం భూ భారతి ద్వారా చేస్తాం

**- వి జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ప్రజలందరూ భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరి ష్కారం లభిస్తుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి నర్సింహ రెడ్డి అన్నారు.బుధవారం జోనల్ కార్యాలయంలో భూభారతి పై రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ఎం.ఆర్.ఓ,శేరిలింగంపల్లి కార్పొరేటర్లు,కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యాన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను డివిజన్,మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు.ధరణి బూతాన్ని బంగాళాఖాతంలో కలిపి కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నేటి నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ డివిజన్లలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామని,పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు అలీ,జహంగీర్,నాయకులు కట్ల శేఖర్ రెడ్డి,మహిళ.కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సునీత ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,నాయకులు జవీద్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాస్నంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**యాలాల్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** డిసిఎంఎస్ ఆధ్వర్యంలో మండలంలోని రాస్నం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు సెంటర్లకు తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తెలిపారు. ప్రైవేట్ దళారులను నమ్మి మోసపోవదని,సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వబడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఇన్చార్జ్ పాండురంగం మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ నర్సిరెడ్డి,డైరెక్టర్లు రాజు,పెద్దపులి ఖాసీం,నర్సిములు గౌడ్,మాజీ ఉప సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,మొగులయ్య,రమేష్ మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల మన్నాన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## కల్హేర్. క్రిష్ణాపూర్ గ్రామంలో ఘనంగా జగద్గురు బసవేశ్వర జయంతి



**కల్హేర్. 30. ఏప్రిల్ ప్రజాజ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం మరియు క్రిష్ణాపూర్ గ్రామ పంచాయితీలో బుధవారం శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరునికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ... నాడు అణగారిన కులాలన్నిం టినీ ఒక్క తాటిపై నడిపించి, లింగ వివక్షతను రూపు మాపిన ఆదర్శమూర్తి బసవేశ్వరుడు అని కొనియాడారు. సకలం బసవేశ్వర మయమని ప్రపంచ జాతులలో రెండే జాతులు ఒకటి ఆడ మగ అని పంచభూతములు ఐదు అని సకల జీవరాశులపై కారుణ్యం ప్రేమ అనురాగం సమానత్వం. కలిగి ఉండగలరని శ్రీ బసవేశ్వరులు బోధించిన సూత్రాలను పాటిస్తూ అనుకరణ చేయగలమని తెలిపిన మహానుభావుడు అని మాజీ పిఎస్ ఏ సొసైటీ చైర్మన్ ముదియాల వీర్ శెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో... మాజీ ఎంపీటీసీ తదూరి సంగప్ప.ప్యాట ఆనంద్. శెట్టి మల్లికార్జున్. వీరప్ప పట్వారి వీరన్న తదితరులు పాల్గొన్నారు. కృష్ణాపూర్‌లో పంచాయితీ సెక్రటరీ రమేష్, నాగిరెడ్డి, తుకారాం, రాజు, జనయ్య,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ బసవేశ్వర జయంతి ఉత్సవాలలో ఘనంగా నిర్వహించి అన్న ప్రసాదంలోనూ వితరణ చేయడం జరిగింది.

# పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన పరిగి విద్యార్థి



**పరిగి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పరిగి పట్టణానికి చెందిన సయ్యద్ మెహమ్మద్ ముబష్షీర్ ఉత్తమ ప్రతిభ కనబరిచి 582 మార్కులతో జిల్లాలో రెండవ ర్యాంకు సాధించాడు. పరిగి పట్టణములో నిఖాన్ కాలనీకి సయ్యద్ నజీర్ కుమారుడైన సయ్యద్ మెహమ్మద్ ముబష్షీర్ సంకల్ప్ విద్యాపీఠం వికారాబాద్‌లో పదవ తరగతి పూర్తి చేసుకున్నాని పాఠశాలలో ఉపాధ్యాయుల తోపాటు తన తండ్రి ప్రోత్సాహంతో తను ఇంతటి విజయం సాధించిచానని నాకు చదువులో సహకరించిన పాఠశాల లోని ప్రతి ఒక్కరికీ ముబష్షీర్ ధన్యవాదాలు తెలిపాడు.

# ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తా

**ఇంపాక్ట్ ట్రైనర్ కుమ్మరి నర్సింలు**



**కల్హేర్. 30. ఏప్రిల్ ప్రజా జ్యోతి :** సంగారెడ్డి నియోజక వర్గంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన ఇంపాక్ట్ క్లబ్స్ ఇంటర్నేషనల్ స్థాపకుడు గంపా నాగేశ్వర్ రావు పర్యవేక్షణలో, డాక్టర్ ఆదినారాయణ రెడ్డి (ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షులు) ఆధ్వర్యంలో 'ట్రైన్ ది ట్రైనర్ వర్క్‌షాప్- 187 బ్యాచ్'లో విజయవంతంగా ట్రైనింగ్ ముగించుకుని, అటెండెన్స్ మరియు అసైన్మెంట్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గంపా నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం జరిగిందని అలాగే తాను తెలుసుకున్న మరియు నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలో మరియు కళాశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేటట్లు, వారు మానసికంగా ఒత్తిడికిలోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేటట్లు, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధించాలని అనుకుంటు న్నారో దానిపై అవగాహన కల్పించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా తన వంతు కృషి చేస్తానని కుమ్మరి నర్సింలు తెలిపారు. ఈ విజయానికి సహకారం అందించినటువంటి ఇంపాక్ట్ ఆదిగురు టీమ్ డైరెక్టర్, ఇన్చార్జెస్, కో-ఆర్డినేటర్స్ మరియు మెంటార్స్ ప్రతిఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# బసవేశ్వర 892వ జయంతి వేడుక.. పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

**హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** మహాత్మా బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ లో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకలలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, 200 మంది మహిళాసోదరిమణులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి చీరలను పంపిణీ చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... మహాత్మ శ్రీ బస్వేశ్వర 892వ జయంతి శుభాకాంక్షలు తెలియచేసారు. హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా బస్వేశ్వరుడి జయంతి వేడుకలు నిర్వహించుకోవడం గొప్ప విషయం అని, బస్వేశ్వరుడి జయంతి సందర్భంగా పేద మహిళలకు చీరలను అందచేయడం చాలా గొప్ప విషయం అని కొండా విజయ్ సామాజిక సేవలను పిఎసి చైర్మన్ గాంధీ కొనియాడారు. విద్య, సమాజం,సమానత్వం గురించి పోరాటం చేసిన మహనీయుడు,సామాజిక ఆధ్యాత్మిక విప్లవకారుడు బసవేశ్వరుని జయంతి సందర్భంగా వారికివే మా నివాళులు. హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్‌బండ్‌పై బసవేశ్వరుడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేసి, ఏటా ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారు. లింగాయత్ జాతి గౌరవాన్ని మరింత పెంచేలా.. లింగాయత్‌ల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు, కోకాపేటలో బసవ భవన్ ఏర్పాటు కోసం విలువైన స్థలం కేటాయించి రూ.10 కోట్ల నిధులను సమకూర్చడం జరిగింది.అదేవిధంగా అపూర్వ ప్రజాస్వామ్య వాది బసవేశ్వరుడు. పాల్కురి సోమనాథుడు తన ఆరాధ్య దైవమైన బస్వేశరునిపై బసవ పురాణం రాశాడు అని, ఆయన గొప్పతనాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం పార్లమెంట్ ప్రాంగణంలో బస వేశ్వరుని విగ్రహాన్ని ఏర్పాటు చేసింది అని అదేవిధంగా లింగాయత ధర్మకర్త సృష్టి కర్త మహాత్మ బస్వేశ్వరుడు విశ్వ గురువు. మహా మానవతా వాది, సంఘ సంస్కర్త, కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థను రూపుమాపడనికి క్రీ.శే. 12 వ శతాబ్దంలో నేపునుకున్న మొదటి సాంఘిక విప్లవకారుడు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదే విధంగా స్త్రీ, పురుష అసమానతలు తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది అని, దళితులకు ఆలయ ప్రవేశం కలిపించిన ప్రగతి శీలి అని, మొట్టమొదట కులాంతర వివాహం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని, తన కాలపు సమాజ జీవితంలో వెలుగులు నింపిన మహనీయుడు బసవన్న అని, ముక్త సమాజ వైతాళికుడు, జగమెరిగిన శ్రేష్ఠ దార్శనికుడు, సామాజిక వ్యవస్థలో సమానత్వం ఉండలని ఆకాంక్షించారు. మనుషులు అంత శాంతి సామరస్యలతో సహజీవనం జరుపాలని బోధించారు. సుఖ సంతోషాలకు కష్టపడి పనిచేయాలని, నిరాడంబరంగా జీవించాలని, అనాదిగా వస్తున్న మూఢ నమ్మకాలను, ఆచారాలను బసవన్న తీవ్రంగా ఖండించారు అని, పిఎసి చైర్మన్ గాంధీ ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున్ శర్మ ,నరేందర్ బల్లా, పాత్రికేయ మిత్రుడు పుట్టా వినయ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# త్వరలో గ్రామాల్లో రెవెన్యూ సమావేశాలు

**- భూభారతి'తో నిర్ణీత గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం**

**- రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు - వ్యక్తికి ఆధార్ భూమికి భూదార్**

**- జియో కోఆర్డినేషన్‌తో భూ పటం, సరైన సరిహద్దులు - ఉచిత న్యాయ సేవలు - కలెక్టర్ క్రాంతి వల్లూరు**










**సంగారెడ్డి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :** నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ -2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. గుమ్మడిదల, జిన్నారం మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై బుధవారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధరణి రికార్డులను భూ భారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ఓఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. త్వరలో గ్రామాల్లో రెవెన్యూ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, పఠాన్ చెర్వు నియోజకవర్గం ప్రత్యేఅధికారి, దేవుజా, ఆర్డీఓ రవీంధర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్లు పరమేష్, బిక్షపతి రెవెన్యూ అధికారులు,రైతులు, రైతు సంఘాలు, మహిళలు, ప్రజా. ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథం సకలజన హితం మన ప్రజా ప్రభుత్వం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పిఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ,రంగారెడ్డి జిల్లా ఆర్డిఓ.....ఆధ్వర్యంలో భూ భారతి చట్టం - 2025 అవగాహనా సదస్సు కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూ భారతి - కొత్త ఆర్ ఓ ఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ...భూ భారతి చట్టం.. రైతుల చుట్టమని అన్నారు. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తదితర డివిజన్ల కార్పొరేటర్లు, జిహెచ్ఎంసీ అధికారులు, స్థానిక సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము కి టిపియుఎస్ అభినందనల సత్కారం

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి)
బుధవారం రోజున వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 98.20% ఉత్తీర్ణతతో నాలుగు స్థానం సాధించిన జగిత్యాల విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



ఈ విషయంలో ప్రోత్సాహం అందించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కి, జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము కి జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు మండల విద్యాధికారులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తపస్ జిల్లా శాఖ పక్షాన తరపున శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా విద్యాధికారి రాముకి సన్మానం చేసిన పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 30, ( ప్రజాజ్యోతి)
బుధవారం రోజు వెలువడిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జగిత్యాల జిల్లా 98.2 % తో, నాలుగవ స్థానంలో నిలిచిన సందర్భంలో, జగిత్యాల జిల్లా విద్యాధికారి కె. రాముకి





పిఆర్టియు టీ ఎస్ జగిత్యాల జిల్లా సంఘ పక్షాన జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీట్స్ తినిపించి, శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల ఫలితాల సాధనలో అద్భుతంగా పనిచేసిన ఉపాధ్యాయులను ప్రశంసించారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రశంసించారు.వచ్చే సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలిపే విధంగా ఉపాధ్యాయులందరూ కూడా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవియన్ రాజు మహేష్,తోట రాజేష్,సురేందర్ బొమ్మకంటి రవి, రాజగోపాల్ రాకేష్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ నాయకులు రాజేందర్ శంకరయ్య కుమారస్వామి,వినోద్,సురేందర్ ప్రమోద్ పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు

### తక్కువ మార్కులు వచ్చాయని, ఉత్తీర్ణత సాదించలేక పోయామని నిరాశ చెందవద్దు. తల్లిదండ్రులు పిల్లల మానసిక పరిస్థితిని గమనిస్తూ,ధైర్యం కల్పించే విదంగా వాళ్లను ప్రోత్సహించాలి ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల బ్యూరో,ఏప్రిల్ 30, (ప్రజా జ్యోతి)



పదో తరగతి ఫలితాల సందర్భంగా విద్యార్థులు తమ ఫలితాలపై ఒత్తిడికి లోనవకుండా ఉండాలని, ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలను తీసుకోవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచించారు. తక్కువ మార్కులు వచ్చాయని నిరాశ చెంది ఏదైనా అఘాయిత్యం చేసుకుంటే అలాంటి తరహా నిర్ణయాలు తల్లిదండ్రులు, సమాజం, విద్యారంగాన్ని చింతించే విధంగా మార్చేస్తాయి అన్నారు.పరీక్షలలో మార్కులు జీవితానికి తుది నిర్ణయం కావని పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే జీవితంలో ఓడినట్టు కాదని మార్కులు కేవలం కొలమానం మాత్రమేనని జీవితం మరెన్నో అవకాశాలతో నిండి ఉంది అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంలో పిల్లలకు మానసికంగా ధైర్యం కల్పించే విదంగా తోడుగా ఉండాలి, వాళ్లను ప్రోత్సహించాలి, విఫలతల్ని అంగీకరించి దాన్ని మించిన విజయాల వైపు దారి చూపాలి అన్నారు.ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఎస్పీ అశోక్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

## సమ్మర్ బాక్సింగ్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

జగిత్యాల టౌన్ ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలోని బాక్సింగ్ సమ్మర్ క్యాంప్ ను అసోసియేషన్ అధ్యక్షులు పాదం మహేందర్, సెక్రెటరీ గువ్వ శ్రీనివాస్ ప్రారంభించారు. బుధవారం సాయంత్రం జగిత్యాల మినీ స్టేడియంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ బాక్సింగ్ క్యాంప్ ను ప్రారంభించారు. ఉదయం 6 గంటల నుండి ఉ. 7:30 వరకు,సా.6 గంటల నుండి సా.7.30 గంటల వరకు మే 1 నుండి నెలరోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపులో పాల్గొన్న క్రీడాకారులకు ఉచితంగా




బాక్సింగ్ కిట్టు ను అందజేయనున్నట్లు అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాదం మహేందర్,సెక్రెటరీ గువ్వ శ్రీనివాస్,అసోసియేషన్ సభ్యులు అరుణ్ ,పాదం తిరుపతి,కిరణ్, కోచ్ వంశీ కృష్ణ,రాకేష్,సతీష్,క్రీడాకారులు దుగ్యాల రాఘవ్ రావు,సాకేత్,వరుణ్,త్రినేశ్, కార్తిక్,స్వరాలి, శ్రయాన్స్ సింహ,తన్వీ, విద్యాధిప్ ,రిషీత్,శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మపల్లి గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమం

కొనరావుపేట:ఏప్రిల్.30(ప్రజా జ్యోతి)
సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూ డయల్ 100 పై అవగాహన కలిగి



ఉండాలని కోనరావుపేట ఎస్ ఐ. కె ప్రశాంత్ రెడ్డి సూచించారు మండలంలోని నిమ్మ పెల్లి గ్రామంలో పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ అపరిచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సాప్ లో ద్వారా వచ్చే బ్లూ కలర్ లింకులను క్లిక్ చేస్తే మీ మొబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ అని అన్నారు అలాగే సీసీ కెమెరాల ఏర్పాటు,రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రస్తుతం పాఠశాలలకు వేసవి సెలవులు ఉన్నందున పిల్లలు అందరూ చెరువులలో వాగులలో ఈత నేర్చుకోవడానికి వెళుతుంటారు ఆ సమయాలలో తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఒకవేళ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు ప్రస్తుతం వేసవికాలం అయినందున గ్రామాలలో దొంగతనాలు జరుగుతున్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏమైనా సమాచారం తెలిస్తే వెంటనే అట్టి సమాచారాన్ని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రతి ఒక్కరూ ఇంటివద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా ప్రజలు తమ బంధువుల ఇంటికి వెళుతుంటే విలువైన బంగారు ఆభరణాలు గాని నగదు గాని ఇంటిలో పెట్టవద్దు అని , ప్రజలు తమ బంధువుల ఇంటికి వెళ్లే ముందు సమాచారంను పోలీస్ స్టేషన్లో ఇచ్చి వెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

### నాణ్యతతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించుకోవాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ధర్మారం మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ,ఏప్రిల్ 30:
కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని దొంగతుర్తి, ఖిలా వనపర్తి, శాయం పేట, నంది మేడారం





గ్రామాలలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఖిలా వనపర్తి గ్రామంలో పల్లె దవాఖాన, నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులోకి తరలించేందుకు అవసరమైన మేర వాహనాల సంఖ్య పెంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ఖిలా వనపర్తి పల్లె దవాఖానా పరిధిలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్ గా ఏ.ఎన్.ఎం.లు చెక్ అప్ నిర్వహించి అవసరమైన టీకాలు వేసుకునేలా చూడాలని అన్నారు. నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ పరిశీలించి, ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా రిజిస్టర్ అయ్యేలా చూడాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ, మధుమేహం వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించి మిగిలి ఉన్న పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బంజెరూ పల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరు చేసిన 71 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో నాణ్యమైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం 400 ఫీట్లకు తక్కువ కాకుండా 600 ఫీట్ల లోపు ఇండ్ల నిర్మాణం లో 4 విడతల లో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం విడుదల చేయడం జరుగుతుందని,పనులు ప్రారంభించనీ లబ్ధి దారులను వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడీ .హౌసింగ్ రాజేశ్వర్ , తహసిల్దార్ వకీల్ , వైద్యులు డాక్టర్ అనుదీప్, డాక్టర్ సుష్మీత , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

### ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 30:
యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎక్కడ రావద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35% మాత్రమే మనం బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. హార్వెస్టర్ల తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంట కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్ అదనపు కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని, అత్యధికంగా రైస్ మిల్లులు ప్రభుత్వ పరిధిలోనే ధాన్యం ప్రాధాన్యతతో బిల్డింగ్ చేసేలా చూడాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డీఎస్ఓ రాజేందర్, డి. ఆర్డి. ఓ కాలిందిని, సంబంధిత అధికారులు, సంబంధిత అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద పదవి విరమణ పొందిన ఏఎస్ఐ రామ్మూర్తి కి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో,ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి):
బుధవారం రోజున జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి





మాట్లాడుతూ.ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన వారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.అనంతరం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ రామ్మూర్తి ని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.

## పదవ తరగతి ఫలితాలలో సిద్ధార్థ విద్యా సంస్థల ప్రభంజనం

జగిత్యాల టౌన్ ఏప్రిల్ 30( ప్రజా జ్యోతి) ..
పదవ తరగతి ఫలితాలలో సిద్ధార్థ విద్యా సంస్థల జ్యోతి,మానస మరియు సూర్య విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. 589 మార్కులతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యధిక మార్కులు సాధించిన విద్యా సంస్థగా సిద్ధార్థ విద్యా సంస్థ చరిత్ర సృష్టించింది.580 మార్కుల పైగా 12 విద్యార్థులు , 570 పైగా 33 , 550




మార్కుల పైగా 94 మరియు 500 మార్కుల పైగా 262 మంది విద్యార్థులు సాధించారు. పరీక్ష కి హాజరు అయిన విద్యార్థులలో 75% పైగా విద్యార్థులు 500 మార్కులు సాధించడం జిల్లా కే గర్వకారణం.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ రావు, బియ్యాల హరి చరణ్ రావు, మౌనిక రావు,రజిత మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు 100% ఉత్తీర్ణత

జగిత్యాల,ఏప్రిల్ 30, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు బుధవారం రోజున వెలువడిన పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించారు జగిత్యాల మండలం లోని జాబితపూర్ పాఠశాల్లో 16 పిల్లలు పరీక్ష రాయగా 16 మంది పిల్లలు పాస్ అయ్యారు అదే విధంగా జగిత్యాల మండలం లోని తాటిపెల్లి జిల్లా పరిషద్ పాఠశాల్లో 34 మంది పిల్లలు పరీక్షలు రాయగా 34 మంది విద్యార్థిని విద్యార్థులు 100%పాస్ అయ్యారు ఈ స్కూల్ చదివిన పిల్లల్లో బొలిశెట్టి వైష్ణవి 569 మార్కులు వచ్చినవి అని పాఠశాల ఉపాద్యాయులు తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా ప్రభుత్వ స్కూల్లో మంచి విద్య తో పాటు పిల్లలకు మెదడు పై స్ట్రెయిన్ లేకుండా వారికి అర్థం అయ్యే రీతిలో విద్య బోధన చేస్తున్నాము అని పాఠశాల ప్రదానోఉపాద్యులు ములస్తం గంగాధర్ తెలిపారు విద్యతో పాటుగా ఫ్రీ మీల్స్, ఫ్రీ యూనిఫామ్లు , ఉచితంగానాట్ బుక్స్ , టెక్స్ట్ బుక్స్ కూడా అంద చేస్తున్నాము అని తెలిపారు ప్రైవేట్ పాఠశాలలో లాగా బట్టి పట్టించకుండా పిల్లలకు అర్థం అయ్యే రీతిలో పాఠాలు బట్టి పట్టించాకుండా బోదీస్తున్నాము అని తెలిపారు.

## నిరుపేద యువతీ వివాహానికి కూలర్ బహుమతి

చొప్పదండి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి




చెందిన గ్రామ సఫాయి కార్మికురాలు గజ్జెల సునీత- దేవదాస్ ల కూతురు సాగరిక వివాహం అశోక్ తో బుధవారం జరిగింది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచన మేరకు వివాహ కానుకగా కాంగ్రెస్ నాయకులు నూతన దంపతులకు కూలర్ బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుక సంజీవ్, చిలుక మల్లయ్య, కనుకుంట్ల స్వరూప గొల్లపల్లి స్రవంతి, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో 96.89 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

### జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి) , ఏప్రిల్ 30:



బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన 96.89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ 10వ తరగతి లో మొత్తం 7 వేల 387 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో హాజరు కాగా 7 వేల 157 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 108 పాఠశాలల్లో 100 శాతం పాస్ పర్సంటేజ్ నమోదయిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 10 ఫలితాలలో కాకర్లపల్లి పాఠశాల ప్రభంజనం

సత్తుపల్లి ఏప్రిల్30 ప్రజా జ్యోతి:
మండల పరిధిలోని కాకర్లపల్లి ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 56 మంది విద్యార్థులు పరీక్షల రాయిగా 56 మంది100% ఫలితాలు సాధించడమే



గాక,559 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల ఎంఈఓ నక్క రాజేశ్వరరావు బుధవారం తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి మట్టా దయానంద్ విజయకుమార్ సూచన మేరకు శ్రీ దూదిపాల రాంబాబు, శ్రీమతి తోటా సుజలా రాణి ప్రకటించిన %=o% 10,116 రూపాయల ప్రైజ్ మనీని సాధించిన విద్యార్థిని కె.ధనదుర్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాకర్లపల్లికు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. 550 పైన ముగ్గురు విద్యార్థులు, 500 పైన 19 మంది విద్యార్థులు సాధించటం పాఠశాల క్వాలిటీ ఎడ్యుకేషన్ కు నిదర్శనం అని,ఇంత మంచి ఫలితాలు సాధించడానికి పాఠశాల ఉపాధ్యాయులు కు మరియు ప్రాథమిక స్థాయిలో చక్కటి విద్యాభ్యాసం చేసిన ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసినారు.

## పది ఫలితాలలో గిరిజన గురుకుల విద్యార్థుల విజయ కేతనం

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :



రఘునాథపాలెం మండలం స్థానిక గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాల ఖమ్మం విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగరవేశారు, పాఠశాల నుండి 74 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 71 మంది ఉత్తమ మార్కులుతో 96% ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన డేగావత్ సంజీవ్ 576/600లి మొదటి ర్యాంక్ సాధించగా నేనావత్ విశాల్ 574/600 భూక్యా చరణ్ తేజ 572/600 కాట్రోత్ మహేష్ 572/600 తేజావత్ రవితేజ 568/600 బానోత్ దినేష్ 567/600 తో పాటు 500 కి పైగా 42 మంది విద్యార్థులు సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెల బాలస్వామి తెలిపి హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
స్థానిక ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్



మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన ఎం. దానయ్య ఎస్ ఐ పిసిఆర్ ఖమ్మం. కే.నాగరాజు ఏ ఎస్ ఐ ఖమ్మం త్రీ టౌన్ పిఎస్. జే. కాంచన దేవి %వా+వా% ఎల్ జి ఎస్ సీపీ కార్యాలయం ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%డ% ఆర్డర్ ప్రసాద్ రావు, ఆర్ ఐ కామరాజు,పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు

ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో 10వ తరగతి ఫలితాలను విడుదల చేశారు. ఈ పరీక్షల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఫెయిల్ అయినా విద్యార్థులు అధైర్య పడవద్దని మరల సప్లమెంటరీ పరీక్షలు రాసి పాస్ కావచ్చని సూచించారు. విద్యార్థులు మున్ముందు ఎన్నో విజయాలు సాధించాలని, అలాగే పరీక్ష ఫలితాల్లో అందరికీ ఆశించిన మార్కులు రాకపోవచ్చని, ఎవరూ నిరాశ పడొద్దని కోరారు. విద్యార్థులు తొందరపడి చెడు నిర్ణయాలు తీసుకోవద్దని, మిమ్మల్ని కళ్ళలో పెట్టి చూసుకుంటున్న మీ కన్న తల్లిదండ్రులు కన్నీరు మిగల్చవద్దని కోరారు.

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి**

**తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు**

**ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు**

**ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
స్థానిక యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని





వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు.
రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతా అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు





తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ,లి జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో 20 వేల ఎకరాల వరకు 1630, 1010 వెరైటీ సాగు జరిగిందని, వీటి కొనుగోలు పట్ల మిల్లర్లు కొంత విముఖతతో ఉండటంతో పలు దఫాలు చర్చలు జరిపి మిల్లర్లను ఒప్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రవాణా సమస్యలను కూడా పరిష్కరించామని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలు, ధాన్యం నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, డిసిఓ గంగాధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**71 మంది లబ్ధిదారులకు 23 లక్షల 33 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**

**సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:
రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సహాయం



నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో 1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 23 లక్షల 33 వేల రూపాయలు, 35 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఆనాడు పాలించిన పాలకులు 10 సంవత్సరాలలో వైద్యం పట్ల ఎప్పుడూ మనం ఇచ్చిన నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద సుమారు 1070 కోట్ల రూపాయలను పేదల వైద్య ఖర్చుల నిమిత్తం పంపిణీ చేశామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున రిలీఫ్ ఫండ్ ఇవ్వడం ఇదే మొదటిసారి అని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పోరేట్



ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 71 మంది లబ్ధిదారులకు 23 లక్షల 33 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 35 మంది లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కూసుమంచి మండల ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరపాలక సంస్థలో పి ఎం ఏ వై 2.0, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై సమీక్ష సమావేశం

ఖమ్మం, ప్రతినిధి ప్రజా జ్యోతి:
స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి ఎం ఏ వై 2.0, ఇందిరమ్మ ఇండ్లు మరియు రాజీవ్ యువ వికాసం వంటి ప్రభుత్వ ప్రధాన సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వార్డ్ ఆఫీసర్లు, అధికారులు, మరియు ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. పి ఎం ఏ వై 2.0 పై సమీక్ష: ప్రధాన మంత్రి అవాస్ యోజన (%వాహీజ్%) 2.0 అమలులో భాగంగా జరుగుతున్న ఇంటి సర్వేలు, లబ్ధిదారుల ఎంపిక, మొదలైన అంశాలపై సవివరంగా చర్చ జరిగింది. ఏఎంసి అధికారులను లక్ష్యాలపై దృష్టి సారించమని, మౌలిక సదుపాయాలు కలిగిన నివాసాలు ప్రతి అర్హుడు పొందేలా



చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు: ఇందిరమ్మ హౌసింగ్ పథకం గురించి సమీక్ష జరగింది. గృహ నిర్మాణానికి సంబంధించి, లబ్ధిదారుల స్థితిగతులు, మరియు స్థల పరిమితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాజీవ్ యువ వికాసం: యువతలో నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రాజీవ్ యువ వికాసం" పై కూడా ఈ సమావేశంలో సమీక్ష జరిగింది. ఎక్కువ మంది యువతను ఈ పథకంలో లబ్ధి చేకూరేలా వార్డు . పథకం అమలులో తారతమ్యాలు లేకుండా చూడాలని అన్నారు ఏఎంసి వ్యాఖ్యలు అధికారులందరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని, ప్రభుత్వ పథకాల అమలు విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని ఎఎంసీ స్పష్టం చేశారు. ప్రజల మేలు కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై విశ్వాసం పెంచేలా పారదర్శకంగా మరియు వేగవంతంగా కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.

## సిహెచ్పి డిప్యూటీ సూపరిండెంట్ కు ఘన సన్మానం

ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని సిహెచ్పి డిప్యూటీ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న యండి. సలీమ్ పదవి విరమణ చేయుచున్నందున బుధవారం యాజమాన్యం, గుర్తింపు సంఘం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిజియం క్రిస్టఫర్ మాట్లాడుతూ సలీమ్ డిప్యూటీ సూపరిండెంట్ గా తమ విధులను సక్రమంగా నిర్వహించారని, విధుల్లో అంకితభావంతో ఉండి వృత్తి ధర్మాన్ని పాటించేవారని కొనియాడారు. సర్వీస్ రికార్డులో ఎలాంటి మెమోలు లేకుండా ఉద్యోగం సర్వీస్ పూర్తి చేశారన్నారు. అనంతరం గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ సలీమ్ సింగరేణిలో బిసిఎఫ్ గా ఉద్యోగంలో చేరి 1992లో సింగరేణి నిర్వహించిన క్లర్క్ ఉద్యోగానికి పరీక్షలు నిర్వహించగ క్లర్క్ గా సెలెక్ట్ అయి అంచెలంచెలుగా ఎదుగుతూ డిప్యూటి సూపరిండెంట్ గా సూపర్ పదోన్నతి పొందారన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘ పిట్ కార్యదర్శి నూనె శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘ నేత ఎస్డి. మహబూబ్,





మినిస్టీల్ స్టాఫ్ లచ్చిరామ్, మోహిన్ బాష, వీరన్న, ఆఫీస్ సూపరిండెంట్ మణి రవింద్ర కుమార్, వజ్రాల అప్పిరెడ్డి, మోషిన్ అహ్మద్, ప్రభుదాస్, యాకూబ్, సంతోష్ కుమార్, మందాల సమ్మయ్య, ముఖేష్ పాసి, వీరస్వామి, హేమంత్ కుమార్, మనోజ్ కుమార్, ప్రకాష్, టి శ్రీనివాస్, బట్టు రవి, బానోతు రవి, శ్వేత, చంద్రకళ, పద్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.





## సెక్యూరిటీ చెక్ పోస్ట్ ప్రారంభం

ఇల్లందు, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె ఓసి ఖమ్మం రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన సెక్యూరిటీ చెక్ పోస్ట్ ను బుధవారం





ఏరియా జియం వీసం. కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ కోయగూడెం నుండి ఇల్లందు సిహెచ్పికి బొగ్గు రవాణా చేసే టిప్పర్లు, బాడి లారీలను తనిఖీ చేయడంలో బాగంగా సెక్యూరిటీ సిబ్బంది అనుగుణంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేటి నుంచి కోయగూడెం నుండి వచ్చే బొగ్గు లారీలు తప్పనిసరిగా ఈ చెక్ పోస్ట్ నందు ఇన్, అవుట్ ఎంట్రీ చేసుకోవాలని, లేనియెడల అట్టి బండిని సిహెచ్పి నందు అన్లోడ్ చేయడం ఉండదని, కోయగూడెంలో లోడు ఇవ్వబడదని పేర్కొన్నారు. బొగ్గు లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఈ చెక్ పోస్ట్ లో ఎంట్రీ చేయించుకోవాలని, లేనియెడల తగు చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, డిజియం (పర్సనల్) జీవి. మోహనరావు, జెకె ఓసి పిఓ కృష్ణ మోహన్, ఏరియా సెక్యూరిటీ అధికారి వి. అంజిరెడ్డి, నాణ్యత అధికారి రామదాస్, జూనియర్ ఇన్స్పెక్టర్ సంక, గుర్తింపు సంఘ పిట్ కార్యదర్శి డి. వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘ పిట్ కార్యదర్శి ఎల్. వీరన్న, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కమిషన్లకు కక్కుర్తి..

## రైతుల శ్రమంతా ఏటిపాలు

## రైతుల కడుపు కొడుతున్న రైస్ మిల్లర్ల యాజమానులు

మహబూబ్ నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 29: రైతుల కడుపు కొడుతున్న రైస్ మిల్లర్ కమిషన్లకు నిర్వహకులు మాత్రం ఇష్టం వచ్చినట్లు వడ్ల తూకాలు చేస్తున్నారు. 41 కేజీలు ఏదైతే నిర్దేశిస్తే దానికి బదులుగా 41 కేజీల 50 గ్రాములు 400 గ్రాముల గ్రామాల రైతులు తెలిపారు. ఇట్టి దాని పైన ఉన్నత అధికారులు తక్షణం స్పందించి పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇది మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లర్ రా వరకు కొనసాగుతున్న బాగోతాలు.





కక్కుర్తి పడుతున్నారు. రైతుల శ్రమంత ఏటి పాలు రైతులు పండించిన వరి పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లని అమ్ముకోవాలని వారు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే దానిని అదునుగా చూసుకొని కొనుగోలు కేంద్రాల



500 గ్రాములు ఇలా అదనంగా తూకాలు చేసి రైస్ మిల్లర్లకు పంపిస్తున్నారు. ఈ రకంగా కొనసాగితే రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎక్కడ అమ్ము కునాల్లో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రైస్ మిల్లర్ దగ్గరికి ఒక లారీ లోడులో ఇంచుమించు 700 బ్యాగుల నుంచి 800 బ్యాగులు లారీ లోళ్ళతో తీసుకపోతే వాళ్లకి అదనంగా 3 నుంచి 4 క్వింటాలకు సుమారుగా 7000 నుంచి 8000 వరకు లాభం వస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇట్లా ఒక రైస్ మిల్లర్ కు పది లారీల లోల్లను పంపిస్తే వారికి లాభం 70 వేల నుంచి 80 వేల వరకు వస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలాగనే ఉండగా రైతులు కొనుగోలు కేంద్రాల నుంచి లారీ లోడులను మిల్లర్రా దగ్గరికి పంపిస్తే అక్కడ కూడా అదనంగా తరుగు ఉంది రాళ్లు ఉన్నాయి మట్టి పిల్లలు ఉన్నాయి అని మాయమాటలు చెప్పి ఒక కేజీ వడ్లను తరుగు కింద ఇస్తున్నట్లు వివిధ

### రైతులకు ఎక్కడ కూడా నష్టం చేయరాదు

**రైస్ మిల్లర్ కమీషన్లకు కకృతి పడరాదు.. రైతుల కడుపు కొడితే చర్యలు తప్పవు**

**డి ఎం రవి నాయక్ మహబూబ్నగర్ సివిల్ సప్లై**



రైతులకు ఎక్కడ కూడా నష్టం చేయరాదని రైతులు పండించిన వరి ధాన్యాన్ని సక్రమంగా నిర్వహించి వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని రైస్ మిల్లర్ ఎక్కడైనా కమిషన్లకు కకృతి పడితే చర్యలు తప్పవని ఆయన తెలిపారు. రైతులు పండించిన పంట తేమశాతం తాలు రాళ్లు రవ్వలు లేకుండా తీసుకొని రావాలని ఆయన తెలిపారు. ఇలా తీసుకొచ్చిన తర్వాత కూడా రైతుల కడుపు కొడితే చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

## భూభారతి చట్టంతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

### రైతుల భూ సమస్యలను రెవెన్యూ అధికారులు న్యాయంగా పరిష్కరించాలి

### ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి): నూతన భూభారతి చట్టంతో రైతుల భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతుల భూ సమస్యలను రెవెన్యూ శాఖ అధికారులు న్యాయబద్ధంగా పరిష్కరించాలని ఎక్సైజ్ పర్యాటక సంస్కృతి క శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం కొల్లాపూర్ నియోజక వర్గంలో కోడేరు మండల కేంద్ర%శీ%లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ గోడౌన్ లో , కొల్లాపూర్ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగామంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ధరణి ద్వారా పరిష్కారం కాని భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి



అర్. ఓ .అర్ చట్టం 2025 ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి రోజున అమలు లోకి తీసుకు వచ్చినట్లు అన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులకు తమ భూముల విషయంలో ఎలాంటి అపోహలకుతావివ్వకుండాజవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టం చేపట్టడం జరిగిందని తెలిపారు.

ధరణి లో ప్రజల భూ సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం-2025 తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. ధరణి తో ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా భూ భారతి చట్టాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. ధరణి చట్టం కారణంగా నెలల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగేదని, వివరించారు . భూభారతి చట్టం అమలు లోకి రాకముందు ఎన్నో రకాల భూ సమస్యలతో రైతులు,సామాన్య ప్రజలు ఇబ్బంది ఎదురుకొన్నారని తెలిపారు.భూమి హక్కు అనేది గౌరవం,అత్మ విశ్వాసం, ధైర్యం అని అన్నారు.భూమి కొనుగోలు చేసిన పట్టాదారు రికార్డు లో నమోదు కాక పోవడం కారణంగా రైతుకు బంధు,రైతు భరోసా రాలేదని తెలిపారు. సాగు చేసుకునే రైతు పేరు కాకుండా ధరణిలో ఉన్న వారే యజమానులుగా వ్యవహరిస్తున్నారు. దాన్ని ఆసరా చేసుకుని తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలంటే మళ్ళీ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.భూ సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాక ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.భూ రికార్డులను సవరణ చేసేందుకు అధికారులకు ధరణి చట్టం లో అధికారం లేదని అన్నారు . ధరణి ద్వారా నష్టపోయిన రైతులకు న్యాయం చేసేందుకు భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు.పాస్ పుస్తకాల్లో సవరణలు నిర్దేశిత సమయంలోగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. గతం లో ఇచ్చిన దరఖాస్తులను,సాధా బైనామా దరఖాస్తులను చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీ చేసిన పాసు పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు కూడా అప్పీలు చేసుకోవచ్చని



భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిం పడతాయని తెలిపారు. నియోజక వర్గంలోనీ రైతులు తమ భూసమస్యల దరఖాస్తులను తహసిల్దార్ కార్యాలయాలలో సమర్పించిన అనంతరం రసీదులు పొంది తన యొక్క వాట్సాప్ నెంబర్ కు పంపాలని, ప్రతి రోజూ వచ్చిన దరఖాస్తులను ప్రింట్ తీసుకొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు మంత్రి తెలియజేశారు.భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలందరినీ గౌరవిస్తూ రెవెన్యూ అధికారులు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. ధరణితో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో నిపుణులచే 17 రాష్ట్రాలలో అధ్యయనం జరిపించిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అన్నారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ తరహా తోడ్పాటు దేశంలోనే మరెక్కడా లేదని అన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ తహసీల్దార్, ఆర్డీఓలకు మ్యుటేషన్ చేసే అధికారాలను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. భూముల కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగ పంపకాలకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే, అసైన్డ్, పీ.ఓ.టీ, ప్రభుత్వ భూములు కావని నిర్ధారించుకున్న మీదట గడువు లోపు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వారసత్వ వీలునామా కింద కూడా మ్యుటేషన్ చేసే అధికారాలను తహసీల్దార్లకు కల్పించారని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట వారసత్వ వీలునామా రిజిస్ట్రేషన్ చేస్తారని సూచించారు. భూ వివాదాల సత్వర పరిష్కారం కోసం భూభారతి ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని తెలిపారు. భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, హద్దులతో పట్టా పాస్ బుక్కులకు మ్యాప్ లను జత చేస్తారని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ తో సర్వే చేయించి సమర్పించే మ్యాప్ లను సర్వేయర్ పరిశీలించి, పట్టా పాస్ పుస్తకంలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సుకు, ఆర్ డి వో, తహసిల్దార్,వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది,గ్రామస్తులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 8లోపు ఆడిట్ నిర్వహణకు దరఖాస్తులు సమర్పించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -30: జిల్లాలోని మున్సిపల్ రికార్డుల ఆడిట్ నిర్వహణకు ఆసక్తి గల ఆడిటర్లు మే 8 లోపు దరఖాస్తులు సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న రామగుండం నగరపాలక సంస్థతో పాటు పెద్దపల్లి ,సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీ లలోని ఏరియా లెవెల్ ఫెడరేషన్, టౌన్ లెవెల్ ఫెడరేషన్ కు సంబంధించిన రికార్డులను ఆడిట్ చేయడానికి ఆసక్తి అర్హత అనుభవం కలిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆడిటర్లు పూర్తి వివరాలతో పాటు తగిన ధ్రువీకరణ పత్రాలను జతచేస్తూ దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఆడిట్ నిర్వహణకు ఆసక్తి అర్హత కలిగిన ఆడిటర్లు తమ దరఖాస్తులను పథక సంచాలకులు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ వారి కార్యాలయంలో మే 08 లోపు సమర్పించాలని, ఇతర వివరాలకు చరవాణి నెంబర్ 6304894940 నందు సంప్రదించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

మొదటిపేజీ తరువాయి..

అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

## ఎక్స్ప్లోజివ్ ఘటనలో కోటి పరిహారం

మొదటిపేజీ తరువాయి..

ముడిసరకును ఈ పరిశ్రమలో తయారు చేస్తారు. ఘటన సమయంలో భవనంలో మొత్తం తొమ్మిది మంది కార్మికులు ఉండగా.. ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## కర్రెగుట్టలను స్వాధీనం చేసుకున్న బలగాలు

మొదటిపేజీ తరువాయి..

ఆపరేషన్ లో పాల్గొన్నాయి. వేల అడుగుల ఎత్తులోని కర్రెగుట్టల్లో శిఖరం వరకు చేరుకున్న బలగాలు బుధవారం జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ కనిపించాయి. సీఆర్పీఎఫ్ నేతృత్వంలో ఛత్తీస్గఢ్కు చెందిన డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్, కోబ్రా బలగాలు పెద్ద సంఖ్యలో తెలంగాణ సరిహద్దులోని కొత్తపల్లి నుంచి ఛత్తీస్గఢ్లోని పూజారికాంకేరు, నంబి, గల్గం, నడిపల్లి ల్లో పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపడుతున్నాయి. ఈ ఆపరేషన్ నేరుగా ఐబీ చీఫ్ రాయపూర్ నుంచి పర్యవేక్షించారు. ఇప్పటికే కర్రెగుట్టను పోలీసు భద్రతా బలగాలు అష్టదిగ్బంధనం చేసి ఆ ఏరియాల్లో మావోయిస్టులు అమర్చిన 150కు పైగా ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఆపరేషన్ తో పాత టీమ్ ను వెనక్కి రప్పించి.. రంగంలోకి కొత్త టీ-మ్÷ఎ పంపిస్తున్నారు.

## ఎస్ఎస్సి ఫలితాలలో షైన్ విద్యా సంస్థల ప్రభంజనం..

- 100% ఉత్తీర్ణతతో అత్యుత్తమ ఫలితాలు
- విద్యార్థులను సన్మానించిన చైర్మన్ కుమార్ యాదవ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి: కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నేలా విద్యారంగంలో విశిష్ట సంస్థగా పేరు పొందిన షైన్ విద్యాసంస్థలు నేడు విడుదలైన పది ఫలితాలలో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకే తలమానికంగా నిలిచారని, షైన్ అంటే కేవలం ఐఐటీ నే కాదు అన్ని రంగాల్లో





మేమే ముందుంటామని మరోసారి నిరూపించామని షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అత్యధికంగా 588 ఆదిత్య దీక్షిత్, 580 జ్ఞాన దీప్, 579 హాసిని, మణికంఠ, రింషా జైనబ్, 578 సాయి శ్రీ, 577 మణి చందన, 576 కార్తిక, త్రిషిక పటేల్, 575 సంప్రీత్ ,574 రాజేష్, అంతేకాకుండా 570 మార్కులకు 23 మంది విద్యార్థులతో పాటు 100% అత్యధిక మార్కులతో జిల్లాలోని షైన్ విద్యార్థులను ముందు వరుసలో ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థిని విద్యార్థులను షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు పి రాజేంద్ర కుమార్, మూగల



రమ లు మాట్లాడుతూ దేశంలోని ప్రతి ప్రతిష్టాత్మక కళాశాలలో సైన్ విద్యార్థులు ఉన్నారని, ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ మానసిక వికాసం విలువలతో కూడిన విద్యను అందిస్తూ నూతన సమాజ నిర్మాణమే షైన్ విద్యాసంస్థల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్, షైన్ ఎర్రగట్టు గుట్ట చైర్మన్ జే. శ్రీనివాస్, ప్రిన్సిపల్స్ జి. రాజ్ కుమార్, పి. విశాల్, ప్రగతి రెడ్డి, కవిత రాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి కన్నా అందించిన సేవలే ముఖ్యం:అదనపు కలెక్టర్ రాజ్ కుమార్

నల్గొండ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి) ప్రభుత్వ సర్వీస్ లో పదవి ముఖ్యం కాదని,అందించిన సేవలే ముఖ్యం స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్ అన్నారు. సమాచార శాఖలో 32 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలందించి బుధవారం నల్గొండ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పదవి విరమణ చేసిన ఆఫీస్ సభార్డినేట్ కొండమ్మ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కొండమ్మ ఆఫీస్



సబార్డినెట్ అయినప్పటికీ ఆమె అందించిన సేవలు మరువలేనివని, ముఖ్యంగా నిత్యం పనులతో బిజిగా ఉండే సమాచార శాఖలో సమర్థవంతంగా పనిచేసే అధికారుల మన్ననలను పొంది పదవి విరమణ పొందడం సంతోషకరమైన విషయం అని అన్నారు.పదవి విరమణ తర్వాత ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్ యాదన్న, కార్యాలయ సిబ్బంది సహదేవ్, రేణుక, పర్వీన్ తోపాటు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అద్వర్యంలో అంతర్గత బిటి రోడ్స్ పనులను ప్రారంభం

గోదావరిఖని , ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) సింగరేణి అద్వర్యంలో అంతర్గత బిటి రోడ్స్ పనులు ప్రారంభం అయ్యాయి.బుధవారం జవహర్ లాల్ నెహ్రు స్టేడియం ముందు గల బిటి రోడ్స్ పనులకు రామగుండం



ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరై సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సింగరేణి ఆర్జీవన్ ద్వారా సుమారు రూ.5 కోట్లతో 23 కిలో మీటర్ల మేర గోదావరిఖని అన్ని కాలనిలలో బిటి రోడ్స్ చేపట్టుచున్నట్లు తెలిపారు.దీంతో ఈ ప్రాంతం రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు.40ఏళ్ల క్రితం రోడ్స్ చెడిపోయి చాల అద్వానంగా మారాయని,స్టేడియం కుడా ప్రత్యేక చొరవతో ఆధునికరించి అన్ని హంగులు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్,డిజియం పర్సనల్ కిరణ్ బాబు,సివిల్ యస్.ఇ వర ప్రసాద్,సివిల్ ఇఇ వసంత్ కుమార్,నాయకులు బొంతల రాజేష్,పెద్దేల్లి తేజశ్వని ప్రకాష్,పొలసాని శ్రీనివాస్ పాల్గోన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967